

# చైతన్యరథం




21, 22 తేదీల్లో అసెంబ్లీ సమావేశాలు

2

అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి

3



సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి సీఎం సాదరంగా ఆహ్వానం పలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలిసారి సెక్రటేరియట్‌లోని తన ఛాంబర్‌కు వచ్చిన పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి ఆలింగనం చేసుకుని స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్‌తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా సీఎంను కలిశారు.



# ఇక.. మిషన్ లోకేష్!




2

- విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లోనూ సరికొత్త పాలసీలు
- ఉద్యోగాల పంటకు 100రోజుల యాక్షన్ ప్లాన్
- మంత్రి బాధ్యతల స్వీకరణకు ముందే ప్రణాళికలు?

[illegible]

## పొలిటికల్ ఎన్‌కౌంటర్



[illegible]

కష్టాలు వింటూ... కన్నీళ్లు తుడుస్తూ!

## మీ వెంట నేనున్నాంటూ 'ప్రజాదర్బార్'లో లోకేష్ భరోసా



7



మంత్రి లోకేష్ మాట ఇచ్చిన ...

అమలైన హామీ

2019లో మీరు గెలిస్తే ఈవీఎంలు మంచివా..

## ఓడితే ఇప్పుడు చెడ్డవా?

జగన్‌రెడ్డిని నిలదీసిన మంత్రి లోకేష్

- ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేసిన జగన్
- తప్పుకోకుండా విరుచుకుపడ్డ టీడీపీ నేతలు

4

## ఈవీఎంలపై జగన్‌రెడ్డి యు టర్న్

8

- మాట మార్చి మరింత దిగజారిన వైసీపీ అధినేత
- వైరాగ్యంలో ఉన్న క్యాడర్‌ను మభ్యపెట్టే ప్రయత్నం

చైతన్యరథం

# ఇక.. మిషన్ లోకేష్!

లోకేష్‌కు పట్టుదలెక్కువ. అదే -ఆయనకు వారసత్వ సంపద. లోకేష్‌ను పడిలేచిన కెరటాన్ని చేసిందీ అదే. ఎక్కడ మాటలు పడ్డాడో అక్కడే నోళ్లు మూయించారు. ఎక్కడ ఓడారో.. అక్కడే గెలిచి చూపించారు. ఐటీ మంత్రిగా డెవలప్‌మెంట్ గేమ్ ఎక్కడ ఆపారో.. ఇప్పుడు అక్కడ్నుంచే మొదలెడుతున్నారు. రాష్ట్రాభివృద్ధికి మూలమైన మానవ వనరులను తీర్చిదిద్దే బాధ్యతలు కూడా అందుకున్న లోకేష్ -ఎన్నికల అలసటను పక్కనెట్టి కొత్త పరుగు మొదలెడుతున్నారు. ముఖ్యమంత్రి తనకు అప్పగించిన బాధ్యతల్లో డిస్టింక్షన్ సాధించాలన్న కసి పరుగది. విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి.. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు కొత్త పాలసీని రూపొందించి.. 'అన్నా' అని పిలుచుకుంటున్న యువతకోసం అనితరసాధ్యమైనదేదైనా చేసి చూపించాలన్న సంకల్పంతో ఉన్నారు. మాట తప్పను, మడమ తిప్పనని చెప్పుకునే రకం కాదు లోకేష్, చేసి చూపించే యువతరం. జగన్ ఏలుబడిలో దారి తప్పిన యువతకు కెరీర్ బాట చూపించి గాడిన పెట్టేందుకు 'మిషన్ లోకేష్' మొదలైంది. అందుకు -వంద రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధమైంది!!



- విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లోనూ సరికొత్త పాలసీలు
- ఉద్యోగాల పంటకు 100రోజుల యాక్షన్ ప్లాన్
- మంత్రి బాధ్యతల స్వీకరణకు ముందే ప్రణాళికలు

అమరావతి (చైతన్య రథం): చేయాలనుకున్న పని పూర్తయ్యేవరకు పట్టువదలని విక్రమార్కుడిలా వెంటాడే తత్వాన్ని తాత ఎన్టీఆర్, తండ్రి చంద్రబాబు నుంచి పుణికిపుచ్చుకున్న యువనేత లోకేష్.. రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా బాధ్యతల స్వీకారానికి ముందే యాక్షన్ ప్లాన్ ప్రారంభించారు. ఎన్నికల్లో అప్రతిహత విజయంతో తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రాష్ట్రప్రజల కోసం తొలిరోజు నుంచే పని మొదలెట్టారు. ప్రజాదర్బార్‌తో ఓవైపు నిత్యం వందలాది ప్రజలు, కార్యకర్తలు, నాయకులను కలిసి వారి కష్టాల్లో పాలుపంచుకుంటూనే... హెచ్ఆర్‌డి మంత్రిగా విద్యావ్యవస్థలో సమూల మార్పులకు ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహించారు. త్వరలోనే ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులతో సమావేశమై.. వారి ఆశలు, ఆకాంక్షల మేరకు దీర్ఘకాలంగా విద్యావ్యవస్థలో వేళ్లూనుకున్న సమస్యలకు పరిష్కారం చూపాలని సంకల్పించారు. ఇందుకోసం వినూత్నమైన ఆలోచనతో ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళిక సైతం సిద్ధం చేశారు. పేదబిడ్డలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం, విలువలతో కూడిన విద్యనందించడం తప్ప మరే ఇతర పనులకూ ఉపాధ్యాయులకు ఉపయోగించరాదన్నది ఆయన అంతరంగం. పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలికవసతుల కల్పన, ఏళ్లతరబడి ఉన్నత విద్యాశాఖలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడం, కోర్టుల్లో ఉన్న చిక్కుముడులను తొలగించి ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ చేయడం, చిన్నారులకు దేశంలోనే నాణ్యమైన స్కూల్ కిట్స్ అందించి, వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనేది యువనేత లోకేష్ ప్రధాన లక్ష్యాలు. వీటితోపాటు ఐదేళ్ల జగన్ పాలనలో ఉనికి కోల్పోయిన ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలకు మళ్లీ గతవైభవం తెచ్చి, ఉద్యోగాల పంట పండించాలని 100 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ఐదేళ్లపాటు నిద్రావస్థలో ఉన్న యంత్రాంగాన్ని యాక్టివేట్ చేసి తనదైన ముద్ర వేసేందుకు మంత్రి లోకేష్ సిద్ధమయ్యారు.

## లోకేష్ పటుపట్టాడంటే ఉడుంపట్టే

ఎంత కష్టమైనా అనుకున్నది సాధించేవరకు వరకు నిద్రపోని మనస్తత్వం నారా లోకేష్ సొంతం. ఈ అరుదైన లక్షణంతోనే కోట్లాది యువతలో స్టార్ ఇమేజ్ సంపాదించుకున్నారు. 2017-19 నడుమ కేవలం రెండేళ్ళ మాత్రమే రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా లోకేష్ పనిచేసినప్పటికీ... ఆయా శాఖల్లో గతంలో ఎవరూ సాధించనంత అభివృద్ధి చేశారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా రెండున్నరేళ్లలో 25వేల కి.మీ.ల సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి రికార్డు సృష్టించారు. గ్రామీణాభివృద్ధి మంత్రిగా యువనేత లోకేష్ తెచ్చిన విప్లవాత్మక సంస్కరణలకుగాను 2018లో ఆయనకు స్కోచ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. పరిపాలనలో ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినందుకుగాను డిజిటల్ లీడర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు సాధించారు. గ్రామీణ పాలనలో సాంకేతికతను విజయవంతంగా ఏకీకృతం చేయడంలో లోకేష్ చేసిన కృషిని గుర్తించి పంచాయత్ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఇన్నోవేషన్ అవార్డును అందజేసింది. కలాం ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్ అవార్డు కూడా లభించింది. 2018 సెప్టెంబర్‌లో చైనాలోని టియాంజిన్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యుఈఎఫ్), ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్ వార్షిక సమావేశానికి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించడానికి లోకేష్ ఆహ్వానం లభించింది. ఆ తర్వాత డబ్ల్యుఈఎఫ్ నెట్‌వర్క్ ఆఫ్ గ్లోబల్ ఫ్యూచర్ కౌన్సిల్స్ (ఎన్జీఎఫ్‌సి)కి నామినేట్ చేయబడిన ఏకైక భారతీయ రాజకీయ నాయకుడు లోకేష్. నవీనమైన, వేగవంతమైన ఆలోచనలతో రెండేళ్లలోనే హెచ్‌సిఎల్, కాన్డ్యుయెంట్, పై కేర్, జోహో, టిసిఎల్, ఫ్యాక్స్ కాన్, సెల్‌కాన్ వంటి ఎన్నో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించి ఆ రంగాల్లో వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారు. తాజాగా రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లోకేష్ సారధ్యంలో అయారంగాల్లో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకునే అవకాశముంది.

## 21, 22 తేదీల్లో అసెంబ్లీ సమావేశాలు

అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాల తేదీల్లో మార్పు జరిగింది. ఈ నెల 24 నుంచి జరుగుతాయని తొలుత పేర్కొన్నారు. ఇప్పుడా తేదీలో మార్పు చేశారు. ఈ నెల 21 నుంచే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 21, 22 తేదీల్లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రొటెం స్పీకర్‌గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యవహరిస్తారని తెలుస్తోంది. రెండ్రోజుల పాటు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక నిర్వహించనున్నారు.



సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంగళవారం ఆయన ఛాంబర్‌కి వెళ్లి కలిసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్

### ఎమ్మెల్యే కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు

## జులై 12న ఉప ఎన్నికలు

అమరావతి: ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన ఎమ్మెల్సీలు సీ రామచంద్రయ్య, షేక్ ఇక్బాల్ పై మండలి చైర్మన్ అనర్హత వేటు వేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ ఉప ఎన్నికకు జూన్ 25న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల దాఖలుకు జులై 2వ తేదీ తుది గడువు. నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు జులై 5 వరకు అవకాశం ఉంటుంది. జులై 12న పోలింగ్ నిర్వహించి, అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారు.

# పవన్‌కు రాజధాని రైతుల ఘనస్వాగతం

## సచివాలయంలోని పేషీని పరిశీలించిన డిప్యూటీ సీఎం


పవన్‌కు ఘనస్వాగతం పలుకుతున్న రాజధాని రైతులు


క్యాంపు కార్యాలయంలో పోలీసు సిబ్బంది గౌరవ వందనం స్వీకరిస్తున్న పవన్

అమరావతి: సచివాలయంలోని తన పేషీని పరిశీలించేందుకు వచ్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంగళవారం రాజధాని రైతులు ఘన స్వాగతం పలికారు. సీడ్ యాక్సెస్ రోడ్డు వద్ద పవన్ కాన్వాయ్‌పై పూల వర్షం కురిపించారు. గజమాలతో జనసేనానిని సత్కరించారు. వెంకటపాలెం నుంచి మందడం గ్రామం వరకు రోడ్డుపై పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. సచివాలయంలో తనకు కేటాయించిన ఛాంబర్‌ను పవన్ పరిశీలించారు. డిప్యూటీ సీఎంగా నియమితులైన పవన్ కల్యాణ్ సచివాలయంలోని రెండో బ్లాక్ మొదటి అంతస్తులోని 212 నెంబర్ ఛాంబర్‌లో బుధవారం బాధ్యతలు స్వీకరిస్తారు. పవన్‌కు గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, పంచా యతీరాజ్, పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖలు కేటాయించిన సంగతి తెలిసిందే.

### క్యాంపు కార్యాలయం పరిశీలన

విజయవాడలో తన కోసం సిద్ధమవుతున్న క్యాంపు కార్యాలయాన్ని మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించి అంగీకారం తెలిపారు. ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయన.. నేరుగా విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంగా కేటాయించిన జలవనరులశాఖ అతిథిగృహం వద్దకు వెళ్లారు. డిప్యూటీ సీఎంకు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ శాయితో కలిసి ఆ భవనాన్ని పవన్ పరిశీలించారు. పై అంతస్తులో నివాసం.. కింది అంతస్తులో కార్యాలయం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. పక్కనే సమావేశమందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేందుకు పవన్ అంగీకరించినట్లు సమాచారం. అధికారులకు ఆయన కొన్ని మార్పులు సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయానికి బయల్దేరి వెళ్లారు.

### పవన్‌కు భద్రత పెంపు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు భద్రత పెంచారు. వై ప్లస్, ఎస్కార్ట్ సెక్యూరిటీతో పాటు బుల్లెట్ ప్రూఫ్ కారును ప్రభుత్వం కేటాయించింది. మాజీ సీఎం జగన్ కాన్వాయ్‌లో ఒకటైన బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని పవన్ కల్యాణ్‌కు కేటాయించారు.

## విత్తనాల కోసం రైతులు ఇబ్బంది పడకూడదు

**- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ**



శ్రీకాకుళం: ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థలు ఛిన్నాభిన్నం అయ్యాయని, కొన్ని శాఖల అధికారులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. అధికారులపై కక్ష సాధింపులు ఉండబోవని స్పష్టం చేశారు. మంగళవారం ఆయన శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..జిల్లా అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో మమ్మల్ని కనీసం ప్రజా ప్రతినిధులుగా సైతం గుర్తించలేదని, జెడ్పీ సమావేశాలకు వచ్చి సమస్యలపై చర్చించలేక పోయామన్నారు. తమ నాయకులు ఎవరు వచ్చినా కలెక్టర్, ఎస్పీ స్థాయి నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు గౌరవించాలని, ఇబ్బంది అయితే ఎమ్మెల్యేల దృష్టికి తీసుకురావాలన్నారు. తమ నాయకులకు ఏ ప్రభుత్వ కార్యాలయంలో అవమానం జరిగినా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులను అధికారులు గౌరవించాలన్నారు.

ప్రతి వారం గ్రీవెన్స్ విధిగా నిర్వహించాలని, గ్రీవెన్స్ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన నిర్ణయాలు ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.వారంరోజులు అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం స్పెషల్‌డ్రైవ్ పెట్టాలని, ఖరీఫ్‌లో రైతులు విత్తనాల కోసం ఇబ్బంది పడకూడదని, రైతులు ఎక్కడైనా ఇబ్బంది పడినా సంబంధిత అధికారులదే బాధ్యత అని అన్నారు. ఎరువులు కూడా రైతులకు ఇబ్బంది లేకుండా సరఫరా చేయటానికి అధికారులు చర్యలుచేపట్టాలని,వంశధార శివారు ఆయకట్టుకు నీరు అందాలని సూచించారు. తక్షణమే వంశధార అధికారులు కాలువల్లో పూడికతీత, చెట్ల తొలగింపు పనులు చేపట్టాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురయ్యాయని, ప్రభుత్వ ఆస్తులు దొంగిలిస్తే జిల్లా కలెక్టర్, ఎస్పీ ఏమి చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం: మంత్రి అనగాని



రేపల్లె: అఖండ మెజార్టీతో గెలిపించిన రేపల్లె నియోజకవర్గం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రేపల్లెలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని మంత్రి అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టలేదని విమర్శించారు. జగన్ తనపై ఉన్న కేసుల కోసమే కేంద్రం చుట్టూ తిరిగారని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలకు అన్యాయం జరిగిందని, వైసీపీ నేతల స్వంత ప్రయోజనాల కోసం కొన్ని పాలసీలు తీసుకొచ్చారన్నారు. ప్రజా వ్యతిరేక పాలసీలపై అధికారులతో చర్చించి తగునిర్ణయం తీసుకుంటామన్నారు. రీసర్వే పేరుతో ప్రజలను మోసం చేశారని,విశాఖ సమీపంలోని భీమిలిలో విలువైన భూములను వైసీపీ నేతలు కొల్లగొట్టారన్నారు. జగన్‌రెడ్డి ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేశారని, ప్రజలకు న్యాయం జరిగేలా తాము చూస్తామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ చెప్పారు.

## అమరావతి, పోలవరం పూర్తిచేయడమే మా లక్ష్యం

- అద్భుతమైన ఆర్థిక రాజధానిగా విశాఖ
- టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా ఉద్ఘాటన



విశాఖ: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం..ఈ రెండూ తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి రాజధానిలేని దుస్థితి తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు సీఎం అయ్యిన మరుక్షణం అమరావతి పనులు మొదలు పెట్టారు.. అవి శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి రాజధానిగా అమరావతి కాబోతోందని గర్వంగా చెబుతున్నామన్నారు.ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చిదిద్దుతామని వివరించారు. దేశంలోనే నెంబర్‌వన్ ఆర్థిక రాజధానిగా విశాఖను మారుస్తామన్నారు. గత వైసీపీ పాలకులు విశాఖ రాజధాని అని చెప్పి ఐదేళ్లపాటు నగరంలో దందాలు చేసారు..ఈనగరాన్ని గంజాయి రాజధానిగా మార్చేశారన్నారు. నగరంలో గంజాయి నిర్మూలనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విశాఖకు పునర్వైభవం కల్పించే బాధ్యత తమదేనని చెప్పారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ఏర్పాటును ప్రజలు హర్షిస్తున్నారని పల్లా శ్రీనివాసరావు వివరించారు.

### పార్టీకి, ప్రభుత్వానికి వారధిలా..

నా శక్తి సామర్థ్యాలు, పార్టీ కోసం పడిన కష్టం చూసి ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు నాకు ఈ బాధ్యతలు అప్పగించారు. నాకు టీడీపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వటం ఉత్తరాంధ్ర ప్రాంతానికి, వెనుకబడిన వర్గానికి ఇచ్చిన ప్రాధాన్యత. పార్టీలో కాలానుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలి. పార్టీని యువ నాయకత్వం ముందుకు తీసుకువెళ్ళాలి.పార్టీకి ప్రభుత్వానికి ఒక వారధిలా పనిచేస్తాను. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయం చేసుకుంటాం. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల భర్తీలో న్యాయం చేస్తాం. బీజేపీ, జనసేనలను సమన్వయ పరచుకుంటూ ముందుకు వెళతాను. రాజకీయ వేధింపుల్లో భాగంగా టీడీపీ కార్యకర్తలపై గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన కేసులను వంద రోజుల్లో తీసి వేయించేలా కృషిచేస్తాను. కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటాం. గాజువాక, విశాఖలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై దృష్టి పెడతాం. స్కిల్ డెవలప్‌సెంటర్ల వల్ల ఎంత మంది అదనపు నైపుణ్యాలు సాధించారనే గణన చేస్తాం. జగన్ రుషికొండ ప్యాలస్‌కు రూ.500 కోట్ల ప్రజాధనం వృథా చేశారని పల్లా విమర్శించారు.

## రేషన్ అక్రమార్కులను వదిలేది లేదు

- తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు
- మంత్రి నాదెండ్ల హెచ్చరిక



అమరావతి: రేషన్ సరఫరాలో అక్రమాలకు తావులేదని.. అక్రమాలకు పాల్పడిన ఎవరినీ వదలిపెట్టబోమని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. విజయవాడలోని తన కార్యాలయంలో మంత్రి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తెనాలిలో మండల స్థాయి స్టాక్ పాయింట్లలో తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో కందిపప్పు, పంచదార, పామాయిల్ తూకాల్లో తేడా కనిపించిందన్నారు. ప్యాకెట్ల తూకంలో 50నుంచి 80 గ్రాములు తక్కువగా ఉందని అన్నారు. ఏపీలో 253మండల లెవల్‌స్టాక్ పాయింట్లలో తనిఖీలుచేసి నివేదిక ఇవ్వాలని అప్పుడే ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇప్పటి వరకు 62ఎంఎల్ఎస్ కేంద్రాల్లో తనిఖీలు పూర్తవగా, 24 చోట్ల అక్రమాలు తేలాయన్నారు. బాధ్యులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. సరకులు సరఫరా చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించామన్నారు. గురువారంలోగా అన్ని స్టాక్ పాయింట్లలో తనిఖీలు పూర్తి చేయాలని ఆదేశించామని తెలిపారు. అక్రమార్కులు అందరిపైనా కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ద్వారా అందించే సరుకుల్లో దోపిడీ చేయడాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటామన్నారు. ప్రజలంతా మార్పును కోరారని... ఆ మేరకు మార్పు తప్పక ఉంటుందని స్పష్టం చేశారు. తాము నిజాయితీగా, చట్టప్రకారం వ్యవహరిస్తామని ఉద్ఘాటించారు. ఎవరైనా ప్రజలను ఇబ్బంది పెట్టినా, మోసం చేసినా సహించేది లేదని హెచ్చరించారు.ధాన్యం అమ్ముకునే రైతులకు అన్యాయం జరగదని.. పారదర్శకంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం

## 2019లో మీరు గెలిస్తే ఈవీఎంలు మంచివా..

# ఓడితే ఇప్పుడు చెడ్డవా?

## జగన్‌రెడ్డిని నిలదీసిన మంత్రి లోకేష్

### ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేసిన జగన్ | తిప్పికొడుతూ విరుచుకుపడ్డ టీడీపీ నేతలు

అమరావతి: ఈవీఎంలపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 2019 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో నువ్వు గెలిస్తే ఈవీఎంలు బాగా పని చేసినట్లా.. 2024లో ఓడిపోతే ఈవీఎంలపై నింద మోపుతావా? అంటూ ఎక్స్‌లో లోకేష్ విరుచుకుపడ్డారు. నీ వైఫల్యాలతోనే ప్రజలు నిన్ను తిరస్కరించారంటూ జగన్ పై మండిపడ్డారు.

అంతకు ముందు మంగళవారం ఉదయం జగన్ ఒక ట్వీట్ చేస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలు ఎన్నికల్లో ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్లే వాడుతున్నాయన్నారు. మన దేశంలోనూ అలాగే ఉపయోగించాలన్నారు. బ్యాలెట్ విధానంతో ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటే దిశగా మనం కూడా ముందుకు సాగాలన్నారు. న్యాయం జరగడమే కాదు.. జరిగినట్లుగా కనిపించాలని, ప్రజాస్వామ్యం మనగలగడం మాత్రమే కాదు.. మనగలుగుతుందని నిస్సందేహంగా చాటాలని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

అంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయడం వల్లనే గెలిచి, తాము ఓడిపోయామని జగన్ చెపుతున్నట్లు స్పష్టమవుతోంది. వైసీపీ ఓటమికి తన అసమర్థత, అవినీతి, అరాచకాలు, అనాలోచిత నిర్ణయాలు కారణాలు కావని జగన్ గట్టిగా నమ్ముతున్నట్లు అర్థమవుతోంది. ఈసారి ఎన్నికలలో తమకు 175కి 175 సీట్లు వస్తాయని జగన్ చెప్పుకున్నారు. ఒకవేళ అన్ని రాకపోయినా ఈ ఎన్నికలలో గెలిచి మళ్ళీ అధికారంలోకి వచ్చి ఉంటే అప్పుడు జగన్ ఈవీఎంలను తప్పు పట్టేవారా?అంటే కాదని తెలుసు. అంటే తాము గెలిస్తే ఈవీఎంలు మంచివి లేకుంటే ప్రజాస్వామ్యానికి హానికరం అని జగన్ భావిస్తున్నట్లు అర్థమవుతోంది. కానీ రాష్ట్రానికి, ప్రజాస్వామ్యానికి, తమకు కూడా జగన్మోహన్ రెడ్డే హానికరమని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు భావించబట్టే జగన్ లక్షల కోట్లు పంచి పెట్టినా తిరస్కరించారని వైసీపి నేతలకు కూడా తెలుసు. కాగా జగన్‌రెడ్డి ట్వీట్‌పై మంత్రులు, టీడీపీ నేతలు మండిపడుతున్నారు.

లోకేష్ స్పందిస్తూ 2019లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈవీఎంలు బాగా పని చేస్తున్నాయని చెప్పారు కదా జగన్.. మరి ఇప్పుడేమైందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం అంటే మీకు పడదు. మీ హయాంలో ప్రజల హక్కులను పరిరక్షించడానికి అంకితమైన సంస్థలు, వ్యవస్థలను క్రమపద్ధతిలో నాశనం చేశారు. ఏళ్ల తరబడి ఏపీ ప్రజలు సమష్టిగా నిర్మించుకున్న వాటిని ఒక్క దెబ్బతో కొట్టిపారేశారు. ముఖ్యమంత్రిగా ప్రభుత్వ సంస్థల్ని, వ్యవస్థల్ని నాశనం చేశారు. మీరు ప్రజల హక్కులను హరించారు. ఈ విషయం వదిలేయండి.. మీరు అక్రమంగా వాడుకుంటున్న ప్రభుత్వ ఫర్నిచర్ ఎప్పుడు వెనక్కు పంపుతున్నారో చెప్పాలి. నిత్యం పేదల జపం చేసే మీరు రుషికొండలో రూ.560కోట్లతో ప్యాలెస్‌ఎలా నిర్మించుకున్నారు. రాష్ట్ర ప్రజలు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పమని అడుగుతున్నారు. ప్రజలు ఎందుకు మిమ్మల్ని పూర్తిగా తిరస్కరించారో ఆలోచించి అంగీకరించండి అంటూ మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు.



### షాక్ నుంచి జగన్ ఇంకా కోలుకోలేదు: సోమిరెడ్డి



బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహించాలన్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యలపై సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల షాక్ నుంచి వైఎస్ జగన్ ఇంకా కోలుకోలేదన్నా రు. ఆంధ్రప్రదేశ్ ఎలాన్ మస్క్‌లా జగన్ మాట్లాడు తున్నారని చురకలంటించారు. గెలిస్తే తన గొప్ప.. ఓడితే ఈవీఎంల తప్పా? అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ గెలిచినప్పుడు ఈవీఎంల గురించి తానేం మాట్లాడాడో ఓసారి గుర్తు చేసుకోవాలి. పరనింద, ఆత్మస్తుతి మాని ఇకనైనా ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలని సోమిరెడ్డి సూచించారు.

### ఇప్పటికైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలి: కేశినేని చిన్ని

మాజీ సీఎం జగన్ ఈవీఎంలపై చేసిన వ్యాఖ్యలపై విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఫైర్ అయ్యారు. ప్రజలు తగిన బుద్ధి చెప్పినా జగన్ ఇంకా మారలేదని, ఇప్పుడు ఈవీఎంల పేరు చెప్పి రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడు తూ... గత ఎన్నికలలో ఇదే ఈవీఎంలు అద్భుతం అని జగన్ చెప్పలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఓటమితో తప్పులు ఒప్పుకోలేక ఈవీఎంలపై నెపం నెడుతున్నారని దుయ్యబట్టారు.



బటన్ నొక్కగానే ఏ గుర్తు అనేది కూడా స్పష్టంగా కనిపించిందని, ప్రజలంతా జగన్ పాలన వద్దని తగిన గుణపాఠం చెప్పారని కేశినేని చిన్ని అన్నారు. భ్రమలు వీడి, ప్యాలస్ నుంచి బయటకి రావాలన్నారు. ప్రజా జీవితంలోకి వస్తే ఇప్పుడు అయినా వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఎన్నికల ముందే విశాఖ భవంతుల ఉదంతం బయటకు వస్తే ఆ 11 సీట్లు కూడా వైసీపీకి వచ్చేవి కావన్నారు. ప్రజాధనం రూ.500 కోట్లు దుర్వినియోగం చేశారని.. బాత్రూంకు రూ. ఐదు కోట్లా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబును కోరతామన్నారు. జగన్ వాస్తవంలోకి వస్తే మంచిది... లేదంటే మూడు నెలల్లో వైసీపీ కనుమరుగు కావడం ఖాయమన్నారు. జగన్ జీవితం అబద్ధాలు, మోసాల మయమని, దోచుకున్న ప్రజా ధనాన్ని పూర్తిగా కక్కిస్తామని కేశినేని చిన్ని స్పష్టం చేశారు. కొంత మంది అధికారులు జగన్‌కు అంటకాగారని.. వారి సంగతి కూడా బయటకి వస్తుందని, జగన్‌కు త్వరలోనే జైలు జీవితం ఖాయమని ఆయన అన్నారు. జగన్ ఇప్పటికైనా కళ్లు తెరిచి బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ సారథ్యంలో ఏపీ అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తారన్నారు. 'జగన్ ఓ ఫర్నిచర్ దొంగ.. ఇప్పుడయినా వాటిని అప్పగించు' గతంలో కోడెలను ఇబ్బంది పెట్టిన పాపం ఎవరూ మరచిపోరని కేశినేని నాని అన్నారు.

### బుద్దా సవాల్



ఈవీఎంలపై జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేత బుద్దా వెంకన్న విరుచుకు పడుతున్నారు. జగన్‌కు ఏ మాత్రం దమ్ము, ధైర్యం ఉన్నా వెంటనే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని బుద్దా వెంకన్న సవాలు విసిరారు. బ్యాలెట్ విధానంలోనే ఉప ఎన్నిక పెట్టాలని ఈసీని కోరుదామని పేర్కొన్నారు. ఉప ఎన్నిక అంటూ జరిగితే ఇప్పుడు వచ్చిన సంత మెజార్టీ కూడా రాదని పేర్కొన్నారు. పులి వెందుల ప్రజలే జగన్‌ను ఓడిస్తారని చెప్పారు. ఆయన ఇకనైనా చిలుక జోస్యాలు చెప్పడం మానుకోవాలని వెంకన్న హితవు పలికారు.

### జగన్ వీడియోను షేర్ చేసిన టీడీపీ

జగన్‌కు 151 సీట్లు వచ్చినప్పుడు అద్భుతంగా పనిచేసిన ఈవీఎంలు 11 సీట్లు వచ్చినప్పుడు మాత్రం ట్యాంపరింగ్ అయ్యాయా అని టీడీపీ ప్రశ్నించింది. 2019 ఎన్నికల ఫలితాలు వచ్చాక జగన్ మాట్లాడిన వీడియోను ఎక్స్‌లో టీడీపీ షేర్ చేసింది. ఆ వీడియోలో జగన్ మాట్లాడుతూ.. ఈవీఎంలు సక్రమంగానే పనిచేశాయని వ్యాఖ్యానించారు. ప్రజలు ఎవరికి ఓటు వేసిందీ వీవీప్యాట్ స్లిప్‌లో కనిపిస్తుందని, తాను ఒక పార్టీకి ఓటేస్తే, అది మరొక దానికి పడితే ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తిరగబడతారని అందులో పేర్కొన్నారు. తాము వేసిన ఓటు.. అనుకున్న పార్టీకే పడిందని వీవీప్యాట్ స్లిప్ ద్వారా జనం నిర్ధారించుకున్నారు. వేరే పార్టీకి వెళ్లినట్టు ఎవరికీ కనిపించలేదు కాబట్టే జనం ఎవరూ, ఎక్కడా ఫిర్యాదు చేయలేదని, ఈవీఎంలపై ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు.

పోలింగ్ మొదలు కావడానికి ముందు అన్ని పార్టీల పోలింగ్ ఏజెంట్లు మాక్ పోలింగ్ నిర్వహిస్తారని, 50 ఓట్లు వేసి చెక్ చేసిన తర్వాత ఈవీఎంలు బాగానే పనిచేస్తున్నాయని సంతకాలు పెట్టిన తర్వాతే పోలింగ్ జరుగుతుందని వివరించారు. అలాంటప్పుడు ఈవీఎంలలో లోపాలున్నాయని, అక్రమాలు జరిగాయని ఎలా చెబుతారని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబుకు అనుకూలంగా తీర్పు వస్తే అన్నీ బాగున్నట్టేనని, లేదంటే మాత్రం ఇలా ప్రజా తీర్పును అవహేళన చేస్తూ నెపాన్ని ఈవీఎంలపై నెట్టేస్తున్నారని ఐదేళ్ల క్రితం జగన్ మండిపడ్డారు. ఇప్పుడు తాను ఓడిపోయే సరికి ఈవీఎంలపై నిందలు వేస్తున్నారని టీడీపీ ఎద్దేవా చేసింది.

---

## మంత్రి లోకేష్ మాట ఇచ్చిన 3రోజుల్లోనే అమలైన హామీ

### ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలపై జీఓ విడుదల

అమరావతి(చైతన్యరథం): ఆయన ఇంకా రాష్ట్ర పరిపాలన కేంద్రం సచివాలయంలో అడుగు పెట్టలేదు. అయినా మంత్రి నారా లోకేష్ తాను చేపట్టిన విద్యాశాఖలో శరవేగంగా యాక్షన్ ప్లాన్ ప్రారంభించారు ఈనెల 15వతేదీన ఉండవల్లి నివాసంలో ఉన్నత విద్యాశాఖ అధికారులతో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించే విద్యార్థులకు వైసిపి ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ఇవ్వడం నిలిపివేసిందని తెలుసుకొని ఆశ్చర్యానికి గురయ్యారు. పుస్తకాలు లేకుండా పేదవిద్యార్థులు ఎలా చదువుతారని ఆ సమావేశంలోనే అధికారులను ప్రశ్నించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తక్షణమే ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌తోపాటు బ్యాగులు కూడా అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు. జూలై 15 నాటికి పాఠ్యపుస్తకాలు పంపిణీ పూర్తి చేయాలని లోకేష్ ఆదేశించడంతో అధికారులు ఆగమేగాలపై మంగళవారం జీవో ఎం.ఎస్. నెం.28ని విడుదల చేశారు. త్వరలోనే పుస్తకాలు పంపిణీ కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నారు.

సాంప్రదాయ రాజకీయ నాయకులకు భిన్నంగా లోకేష్ తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మంగళగిరి ప్రజల కోసం తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గత నాలుగురోజులుగా ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

# చంద్రబాబు నాయకత్వంలో ఇక అన్నీ మంచిరోజులే

## గౌరవసభ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తుందన్న భువనేశ్వరి

- అద్భుతమైన ప్రజాతీర్పుతో ప్రజాపాలన మొదలైంది
- నిజం గెలవాలిలో నాడు ప్రజల బాధలు చూశాను
- నేడు రాష్ట్ర ప్రజల్లో తామే గెలిచామన్న సంతోషాన్ని చూశాను
- పోలవరం, అమరావతి గర్వంగా నిలబడతాయి



అమరావతి(చైతన్యరథం): అద్భుతమైన ప్రజాతీర్పుతో రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి ఇక అన్నీ మంచిరోజులేనని ఎక్స్‌లో భువనేశ్వరి పేర్కొన్నారు. నాడు నిజం గెలవాలి కార్యక్రమంలో ప్రజల ఆవేదన చూశాను...బాధలు విన్నాను...ఇబ్బందులు తెలుసుకున్నాను. అణచివేతను అర్థం చేసుకున్నాను. నేను కోరుకున్నట్లుగానే అద్భుతమైన ప్రజాతీర్పుతో ప్రజా పాలన మొదలైంది. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రజలు తామే గెలిచామన్నంత సంతోషంలో ఉన్నారు. స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. తమ అభిప్రాయాలు చెప్పగలుగుతున్నారు. నాడు జరిగిన అన్యాయాలను నిర్భయంగా ప్రస్తావిస్తూ... తాము పడిన క్షోభపై గళం విప్పుతున్నారు. నాడు అశాంతితో బతికిన ప్రజల మనసులు నేడు తేలిక పడ్డాయి. మహిళలు తమ రక్షణపై, తల్లులు తమ బిడ్డల భవిష్యత్తుపై ధైర్యంగా ఉన్నారు. రాష్ట్ర ప్రజల ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. ఇది నా మనసుకు ఎంతో సంతోషాన్నిచ్చింది. ఇక ప్రజలకు అంతా మంచే జరుగుతుంది.

కూటమి ప్రభుత్వంలో... చంద్రబాబు పాలనలో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుంది. రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయి. చంద్రబాబు దీక్ష, పట్టుదలతో సవాళ్లను, విధ్వంసాన్ని అధిగమించి జీవనాడి పోలవరం ముందడుగు వేస్తుంది. 5 కోట్ల రాష్ట్ర ప్రజల భాగస్వామ్యంతో ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి మంచి చేయాలనే చంద్రబాబు సంకల్పం నెరవేరుతుంది. ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు గౌరవం దక్కుతుంది. ప్రజలే సుప్రీం అని చాటి చెప్పిన తిరుగులేని తీర్పుతో ఇక కౌరవ సభ స్థానంలో గౌరవ సభ కొలువుదీరుతుంది. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందనే పూర్తి నమ్మకం నాకుంది అని భువనేశ్వరి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు పరిశీలన కు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫోటోలను భువనేశ్వరి షేర్ చేశారు.

### అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్ నియమితులయ్యారు. 2014-19 మధ్యలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయనే అడ్వకేట్ జనరల్‌గా వ్యవహరించారు. తిరిగి ఇప్పుడు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావటంతో అడ్వకేట్ జనరల్ పదవికి దమ్మాలపాటినే ఎంపిక చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### పీఆర్‌సీ చైర్మన్ మన్మోహన్ సింగ్ రాజీనామా

అమరావతి: 12వ వేతన సవరణ సంఘం (పీఆర్‌సీ) చైర్మన్ మన్మోహన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. సీఎస్ నీరబ్ కుమార్‌కు రాజీనామా లేఖ పంపించారు. గత వైసీపీ ప్రభుత్వం పీఆర్సీకి సిబ్బందిని కేటాయించనందున ఆ పదవి నుంచి తప్పించాలని మన్మోహన్ సింగ్ కోరారు. ఉద్యోగులను కేటాయించకపోవడంతో పీఆర్సీ కమిషన్ అసలు పని ప్రారంభించలేకపోయిందని మన్మోహన్ సింగ్ తన రాజీనామా లేఖలో తెలిపారు.

### కేంద్రమంత్రిగా శ్రీనివాసవర్మ బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ: కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నరసాపురం లోకసభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఎన్నికల్లో విజయం సాధించిన భూపతిరాజు శ్రీనివాసవర్మకు కేంద్ర సహాయమంత్రి పదవి వరించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో శ్రీనివాస వర్మ కుటుంబ సభ్యులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, జీవీఎల్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ, ప్రజల సెంటిమెంట్ ను గౌరవిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చూస్తానని తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబుతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చేందుకు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన కంపెనీలతో మాట్లాడి తిరిగి రాష్ట్రానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# జగన్ హయాంలో పోలవరం సర్వనాశనం

## ప్రాజెక్ట్‌ను పూర్తి చేసేది చంద్రబాబేనన్న పంచుమర్తి



అమరావతి: ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టును మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధోగతిపాలు చేశాడని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియాతో పంచుమర్తి మాట్లాడుతూ జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 20ఏళ్ల క్రితం పోలవరానికి శంకుస్థాపన చేసినా ఒక్క అడుగూ ముందుకు పడలేదన్నారు. కమీషన్లకోసం జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చారని మండిపడ్డారు.ప్రాజెక్ట్ నిర్మాణం ఊసెత్తకుండా డబ్బులు దోచుకునేందుకు వీలున్న కాలువల నిర్మాణంతో కాలయాపన చేశారన్నారు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పరుగులు పెట్టించి 72శాతం పనులు పూర్తిచేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఒక్కరోజులో 35వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్‌రికార్డు సృష్టించారని అనురాధ గుర్తుచేశారు. ఒక్కచాన్స్ అంటూ జగన్ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు పీక్కుతిన్నారని ధ్వజమెత్తారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కమీషన్లు దండుకుని ప్రాజెక్టును గోదాట్లో ముంచారని ఎమ్మెల్సీ అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం పూర్తయితే 7.20 లక్షల ఎకరాలకు సాగునీరందేదని, 23లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగేదని తెలిపారు. ఉత్తరాంధ్రలోని వందలాది గ్రామాలకు తాగునీరు అందేదన్నారు. పోలవరం పూర్తయి ఉంటే విశాఖ పారిశ్రామికి హబ్‌గా ఎదిగేదని, పొరుగు రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, ఒడిశాకు సైతం నీళ్లు ఇచ్చే స్థితిలో ఉండేవాళ్లమన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తానని మోసపు మాటలు చెప్పిన జగన్.. ఆయన కోసం మాత్రం రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ కట్టుకున్నాడని దుయ్యబట్టారు. ఇదేనా మీరు ఉత్తరాంధ్రకు చేసిన అభివృద్ధి అని మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసేది ముఖ్యమంత్రి చంద్రబాబే, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేది చంద్రబాబే అని ఎమ్మెల్సీ అనురాధ ఉద్ఘాటించారు.

# పలు పథకాలకు మళ్లీ పాతపేర్లు




అమరావతి: రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాల పేర్లను మార్చుతూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు వెలువరించింది. 2019లో వైకాపా అధికారంలోకి రాగానే టీడీపీ హయాంలో అమలైన పథకాల పేర్లు మార్చింది. అన్ని పథకాలను జగనన్న, వైఎస్సార్ పేర్లతో అమలు చేసింది. తాజాగా పూర్వపు పేర్లనే మళ్లీ తీసుకొస్తూ సాంఘిక సంక్షేమ శాఖ జీవో విడుదల చేసింది. ఆ మేరకు వెబ్‌సైట్లు, ఇతర చోట్ల మార్పులు చేయాలని ఆదేశించింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆదేశాల మేరకు అధికారులు ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

**మారిన పథకాల పేర్లు..**

జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన: ఇకపై పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్

జగనన్న విదేశీ విద్యా దీవెన: అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి

వైఎస్సార్ కల్యాణమస్తు: చంద్రన్న పెళ్లికానుక

వైఎస్సార్ విద్యోన్నతి: ఎన్టీఆర్ విద్యోన్నతి

జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం: ఇన్సెంటివ్స్ ఫర్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్

### మంత్రులకు ఛాంబర్లు కేటాయింపు

అమరావతి: డిప్యూటీ సీఎం, మంత్రులకు ఛాంబర్‌లను కేటాయిస్తూ సాధారణ పరిపాలనశాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. బ్లాక్-2లో ఏడుగురు, బ్లాక్-3లో ఐదుగురు, బ్లాక్-4లో ఎనిమిది మంది, బ్లాక్-5లో ఐదుగురు మంత్రులకు ఛాంబర్లను కేటాయించింది. బ్లాక్-2లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డిల ఛాంబర్లు ఉంటాయి. బ్లాక్-3లో మంత్రులు గొట్టిపాటి రవి, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయస్వామి, ఎన్ఎండీ ఫరూక్‌లకు, బ్లాక్-4లో అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు, సవిత, టీజీ భరత్, లోకేష్ రాం ప్రసాద్‌రెడ్డి, కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడుకి ఛాంబర్లు కేటాయించారు. బ్లాక్-5లో బీసీ జనార్దన్‌రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్, సత్యకుమార్‌ల ఛాంబర్లు ఉంటాయని సాధారణ పరిపాలనశాఖ తెలిపింది.

### పాస్ పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాలపై

# ఫొటోలు, రాజకీయ రంగులు ఉండొద్దు

- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి: గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు సంబంధించిన లోగోలు, సర్టిఫికెట్లు జారీ చేసే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. పాస్ పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాల్లో ఎలాంటి ఫొటోలు, రంగులు, రాజకీయ పార్టీ జెండాలు ఉండేందుకు వీల్లేదని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2019-24 మధ్య అమలు చేసిన కొన్ని పథకాలకు పేర్లు మార్చామని ఆమేరకు ఆదేశాలు ఇచ్చినట్టు వెల్లడించింది. గత ప్రభుత్వంలో పథకాలకు ఉన్న పేర్లను తక్షణం తొలగించాలని సూచించింది. కొత్త పేర్లు ఖరారు చేసేంత వరకూ సదరు పథకాల జనరల్ పేర్లను కొనసాగించాలని స్పష్టం చేసింది. పార్టీ రంగులు, జెండాలతో ఉండే ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లు, పాస్ పుస్తకాలు, లబ్ధిదారుల పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాలను నిలిపివేయాల్సిందిగా ఆదేశాలిచ్చింది. ధ్రువీకరణ పత్రాలు, పాస్ పుస్తకాలు, ఇతర పత్రాలు జారీ చేయాల్సిన నమూనాలను కూడా జత పరుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఆదేశాల్లో ఎలాంటి మార్పులు జరిగినా తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేసింది. ఈ మేరకు కార్యదర్శులు, విభాగాధిపతులకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### కొత్తగా.. రెక్కలొచ్చెనా!

నవ్యాంధ్రను ఐదేళ్లపాటు పీడించిన శనిశకం ముగియడంతో -రాష్ట్రంపై వేకువ పల్లపర్చుకుంటోంది. కొలువుదీరిన కొత్త ప్రభుత్వంలో బాధ్యతలు భుజానికెత్తుకున్న అమాత్యులూ -మార్గనిర్దేశకుడైన ముఖ్యమంత్రి సారథ్యంలో ప్రగతి ప్రయాణానికి సిద్ధమవుతున్నారు. చంద్రబాబు సంకల్పించిన 'వికసితాంధ్ర' దిశగా రాష్ట్రం అడుగులేస్తోన్న దృశ్యాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. ఈ దశలో యువనేత, ఐటీ మంత్రి లోకేష్ చేసిన ప్రకటన -ఇటు యువతరంలోను, అటు పారిశ్రామికవర్గాల్లోనూ కొత్త ఆశలు రేకెత్తించేదే. ఐటీ రంగంలో ఇన్వెస్టర్లకు అనుకూలమైన కొత్త పాలసీని త్వరలోనే తెస్తామన్నది లోకేష్ ప్రకటనా సారాంశం. జగన్ ఏలుబడిలో జవసత్వాలు కోల్పోయిన ఐటీ రంగానికి కొత్త ఊపిర్లూదే సమాచారమే ఇది. ఐటీరంగం బలోపేతానికి ప్రణాళికలు సిద్ధం చేసి.. కొత్త ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ ఐటీ పాలసీ తెస్తామని రెండు రోజుల క్రితం లోకేష్ చేసిన ప్రకటన యువతరంలో ఆశలు రేకెత్తిస్తోంది. విశాఖపట్నం పోర్టు సిటీని ఐటీ హబ్‌గా, టెంపుల్ టౌన్ తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న అమాత్యుడి ఆలోచన.. రాష్ట్ర ప్రగతికీ ఊపునిస్తోంది. దక్షిణాది రాష్ట్రంలో యూనిట్ల ఏర్పాటుకు ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలను ఆహ్వానించేందుకు, ఆకర్షించేందుకు కొత్త మంత్రి రంగం సిద్ధం చేస్తుండటం శుభపరిణామం!

ఉమ్మడి రాష్ట్రానికి, విభజన తరువాత తెలంగాణ ప్రగతికి ఐటీయే చుక్కాని. అందుకు ఆద్యుడు -చంద్రబాబు. విభజిత రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా.. ఐటీని సువ్యవస్థితం చేసి సత్వరాభివృద్ధికి బాటలు వేయాలన్న బాబు సంకల్పం బుడిబుడి అడుగులతోనే మొదలైంది. ప్రాథమికంగా లక్ష ఉద్యోగాల కల్పన, 200 కోట్ల డాలర్ల పెట్టుబడులే లక్ష్యంగా పాలసీని ప్రకటించింది బాబు ప్రభుత్వం. అదే -2018 ఐటీ స్టార్టప్స్ ర్యాంకింగుల్లో నవ్యాంధ్రను ప్రథమ స్థానాన నిలిపింది. ఐటీ అడుగులు వేగవంతమవుతున్న తరుణంలో -విధ్వంస పాలకుడు గద్దెనెక్కాడు. చంద్రబాబు చేసిన మంచిని తుంచేయడమే పాలసీగా పెట్టుకున్న పాలకుడు -పనికొచ్చే పాలసీకి పాతరేశాడు. విఘాతయోగ్యమైన అసమర్థ పాలసీకి పురుడుపోశాడు. జగన్ ప్రకటించిన 2021-24 ఏపీ ఐటీ పాలసీ.. 'ఆశలెక్కువ -అసలు తక్కువ' అన్నట్టే సాగింది. సకల సౌకర్యాలు, మౌలిక సదుపాయాలతో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో కాన్సెప్ట్ సిటీలను పాదుకొల్పుతానన్నది జగన్ చెప్పిన అతి పచ్చి అబద్ధం! మానవ వనరుల లభ్యత, నివాస ప్రాంతాల పురోగతికి ప్రతిజ్ఞ చేసినా -ఏ ఒక్కచోటా ఏ ఒక్క కాన్సెప్ట్ సిటీ ప్రత్యక్షం కాలేదు. విశాఖపట్నంలో అత్యాధునిక ఐటీ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇతర ఆధునిక కోర్సుల్లో శిక్షణనిచ్చి యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామన్న వాగ్దానాన్నీ నెరవేర్చలేదు. అదే ఐటీ పాలసీలో పేర్కొన్న 'ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ పార్కు' సైతం కాగితాల్లోనే మునగదీసింది. ఏపీలో యాక్సిలరేటెడ్ స్టార్టప్స్ పథకంతో అంకుర సంస్థల ప్రోత్సాహం, రూ.100 కోట్లతో 'ఫండ్ ఆఫ్ ఫండ్స్' నిధి వంటివన్నీ జగన్ పుణ్యాన సుషుప్త స్థితిలోనే ఉండిపోయాయి. ఫలితంగా దేశ ఐటీ మానవ వనరుల్లో 10శాతంగా ఉన్న నవ్యాంధ్ర యువత -దిక్కులేని స్థితిలో పొరుగు ప్రాంతాలకు తరలిపోయింది. బతుకు తెరువు వెతుక్కుంటూ హైదరాబాద్, చెన్నై, బెంగళూరులాంటి ప్రాంతాలకు వలసపోయింది. బహుళజాతి కార్పొరేషన్లకు దీటుగా దేశదేశాల్లో పాగా వేస్తున్న భారత టెక్ దిగ్గజాలు- జగన్ పాలనకు జడిసిపోయి.. ఏపీకి మొహం చాటేయడం రాష్ట్రానికే నగుబాటు!

ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో -అడుగంటిన ఐటీ ఆశలు కొత్త చిగుళ్లేస్తున్నాయి. కొత్త రెక్కలు అల్లారుస్తున్నాయి. రాష్ట్రంలో ఐటీని సువ్యవస్థితం చేసి సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేయాలనుకున్న అప్పటి ఔత్సాహిక యువనేత చేతికే మళ్లీ ఐటీ పగ్గాలు అందడం రాష్ట్రం చేసుకున్న అదృష్టం. ఐటీరంగాన్ని అగ్రపథానికి తీసుకెళ్లేందుకు అప్పట్లో రచించిన ప్రణాళిక ఎక్కడాగిందో.. అక్కడినుంచే మరింత బలంగా అమలయ్యే అవకాశం లేకపోలేదు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తానని, రాష్ట్ర సరిహద్దుల దాటాల్సిన అవసరం లేకుండా ఉపాధి మార్గాలు చూపుతానని ఎన్నికల ప్రచారంలో కంకణం కట్టుకుని మరీ చెప్పిన యువనేత.. ఆ యజ్ఞకార్యాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేయగలడన్న ఆశలు కొత్తతరానికి సరికొత్త ఊపిరి. అటు యువగళంతోను, ఇటు ఎన్నికల ప్రచార సమయంలోనూ రాష్ట్రంలో విస్తృత పర్యటనలతో యువత నాడి పట్టుకున్న లోకేష్ -అందుకు అనుగుణమైన ప్రణాళికలనే సిద్ధం చేస్తారన్న అంచనాలున్నాయి. మరోపక్క -'స్కిల్ సెన్సస్'తో యువతదగ్గరున్న నైపుణ్యాలేంటి? మార్కెట్ డిమాండ్ ఏంటి? అందుకు యువతను ఎలా సన్నద్ధం చేయాలి' అన్న విషయంపైనా సర్కారు దృష్టి పెడుతున్న నేపథ్యంలో.. రాష్ట్రంలో యువతకు మంచి రోజులు వస్తున్నట్టే భావించొచ్చు. నవ్యాంధ్ర సంకల్పం నెరవేరాలి. ప్రగతి ఫలాల దిశగా ప్రయాణం సాగాలని ఆశిద్దాం!!

## మాటకు మాట



**న్యాయం జరగడం ఒక్కటే ముఖ్యం కాదు. జరిగినట్టు కనిపించాలి కూడా: జగన్మోహన్ రెడ్డి**



కామన్‌మేన్: తమరు గద్దెమీదున్నపుడే కళ్లు తెరిచుంటే ఒక్క న్యాయమేం ఖర్మ, తమరు చేసిన అన్యాయాలు, దోపిడీలు, దుర్మార్గాలు, కుట్రలు, కుతంత్రాలు, ఏడుపుగొట్టు పనులు, విధ్వంసాలు, వినాశనాలు.. చాలా కనిపించేవి. ఐదేళ్లా కళ్లు మూసుకున్నావ్. వచ్చే ఐదేళ్లా మూసుకునే ఉంటానన్నావ్. న్యాయమైనా, ధర్మమైనా ఎలా కనిపిస్తుంది బాస్.. ఒకసారి ఆలోచించు..

**జ.మో.రె: ప్రజాస్వామ్యం కూడా.. గెలవడంతోపాటు నిస్సందేహంగా గెలిచినట్టు కనిపించాలి.**

కా.మే: ప్రజాస్వామ్యం గెలిచింది. ప్రభుత్వం ఏర్పాటైంది. పాలన మొదలైంది. రేపో మాపో అసెంబ్లీ భేటీలూ మొదలవుతున్నాయి. అఫ్‌కోర్స్ విపక్షంలో కూడా లేవుకదా.. ఇన్ఫర్మేషన్ వచ్చుండదు..

**జ.మో.రె: ప్రపంచం మొత్తమ్మీద ప్రజాస్వామ్యం కొనసాగుతున్న అత్యధిక దేశాల్లో ఎన్నికల ప్రక్రియ కోసం పేపర్ బ్యాలెట్లు వాడుతున్నారు.**

కా.మే: అదా నీ బాధ. ఏదీ, ఇప్పుడు కళ్లుమూసుకుని గతంలోకి జంప్‌చెయ్. తమరేమన్నారో తమరికే వినిపిస్తుంది....

# పాపం.. ఊరికేపోదు!

**నాయకుడనేవాడు -ఊరికి ఉపకారిగా ఉంటాడు. ఒక్కఛాన్స్ అడిగాడని జగన్‌ను నాయకుడిని చేసినందుకు -రాష్ట్రానికే ఉరివేశాడు. ఐదేళ్ల పాలన మొత్తం.. ప్రజలపై ప్రేమతోకంటే బాబుపై పగతోనే సాగించిన జగన్ -మహాపాపానికే ఒడిగట్టాడు. రాష్ట్ర జీవనాడి పోలవరాన్ని విచ్ఛిన్నంచేసి పాతకానికి ఒడిగట్టాడు. ఆనకట్ట పూర్తైతే చారిత్రక నిర్మాణ రూపశిల్పిగా చంద్రబాబు పేరు ఆచంద్రతారార్కం ఉంటుందన్న భయం, కక్షతో మొత్తం వేలకోట్ల ప్రాజెక్టు ఉనికికే ముసలం తెచ్చాడు. జగన్ హయాంలో ఇంచుపని ముందుకెళ్లకపోయినా.. ప్రాజెక్టు మళ్లీ మొదటికొచ్చిన దుస్థితి అతని క్రూర స్వభావాన్ని తేటతెల్లం చేసేదే!**

నీరుకొండ ప్రసాద్

పోలవరాన్ని విధ్వంసం చేసి రైతుపాలిట రాక్షసుడిగా మిగిలాడు జగన్‌రెడ్డి. ఆంధ్రకు సాగు, తాగునీరు, విద్యుత్‌వంటి ప్రయోజనాలు చేకూర్చే బహుళార్ధక సాధక ప్రాజెక్టు పోలవరాన్ని బలిపీఠంపైకి నెట్టి ఐదు కోట్ల ఆంధ్రుల ఉసురు పోసుకొన్న సైంధవుడు జగన్. పోలవరం పూర్తికాకుంటే రాష్ట్రం ఇబ్బందుల్లో పడుతుందని విపక్ష నేతగా గుండెలు బాదుకున్న జగన్.. అధికారంలోకి రాగానే పోలవరం పాలిట రాక్షసుడయ్యాడు. పోలవరం నిర్మాణం కోసం ఐదు కోట్ల ప్రజలు ఏడు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రం నుంచి కరవును తరిమేయడానికి కాటన్ కాలంలో తలపెట్టిన పోలవరం ప్రాజెక్టు మరో ఏడాదిన్నరలో పూర్తికానుందని ప్రజలు సంతోష పడుతున్న సమయంలో అధికారంలోకొచ్చిన జగన్.. పూర్తికావచ్చిన పోలవరంపై కాలకూట విషం చిమ్మాడు.

పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి. రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఆధార పడివుంది. అందుకే దీని నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఒక బృహత్తర యజ్ఞంగా భావిస్తూ వచ్చారు చంద్రబాబు. ప్రతి సోమవారాన్ని పోలవారంగా మార్చి, ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, 76 సార్లు వర్చువల్ సమీక్షలు, 30 సార్లు ఫీల్డ్ విజిట్స్‌తో ఎక్కడా ఎటువంటి ఆటంకాలు రాకుండా ప్రాజెక్టు సాకారం దిశగా పనులు పరుగులు పెట్టించారు. దేశంలోనే అతిపెద్ద భారీ ప్రాజెక్టు నిర్మాణం యుద్ధప్రాతిపదికన సాకారం దిశగా సాగటం చంద్రబాబు పట్టుదలకు, నిబద్ధతకు అద్దం పట్టింది ఆరోజు. రైతుల బంగారు భవితకు బాటలు వేసే బహుళార్థక సాధక ప్రాజెక్టును ఎంత తొందరగా పూర్తి చెయ్యగలిగితే రాష్ట్రానికి అంత మేలు జరుగుతుందని భావించి పోలవరాన్ని మూడేళ్లలో 72 శాతం పూర్తి చేసింది అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం. దీంతో పోలవరం పూర్తవుతుందన్న ఆశావాహ దృక్పథం రాష్ట్రమంతా పరవళ్లు తొక్కింది. కానీ 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి భ్రష్ట నిర్వాకాలతో పోలవరం పరిస్థితే అగమ్యగోచరంగా మారింది. 26 జిల్లాలను స్వర్గతుల్యం చేసే సముజ్వల వికాసానికి వరం పోలవరం. అలాంటి పవిత్ర ప్రాజెక్టును గోదావరిలో ముంచారు.

మూర్ఖత్వం, మొండితనం, మోసంతో రాష్ట్ర ప్రగతికి ప్రాణప్రదమైన బహుళార్థక సాధక ప్రాజెక్టును బలిపీఠం ఎక్కించారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ వ్యతిరేకించినా అవినీతి జరిగిందంటూ రివర్స్ టెండర్స్ పేరుతో జగన్‌రెడ్డి ఆడిన జగన్నాటకం అప్పటి వరకు పరుగులు తీసిన పోలవరం పాలిట శాపమైంది. 2019లో అధికారం చేపట్టిన వైసీపీ.. కాంట్రాక్టు సంస్థను మార్చకుండా అదే వేగంతో ప్రాజెక్టు పనులు సాగించివుంటే ఈరోజు పోలవరానికి ఈ పరిస్థితి దాపురించేది కాదు. జగన్ అధికారంలోకి రాగానే రివర్స్ టెండరింగ్ అంటూ పోలవరంపై పగపట్టి పడగొట్టారు. కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్టరును మార్చవద్దని హెచ్చరించినా వినిపించుకోలేదు. 2018లో పూర్తయిన డయాఫ్రం వాల్‌పై 2020నాటికి ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మించాలన్న విషయాన్నీ పట్టించుకోలేదు. కాఫర్‌డ్యాం గ్యాప్‌లు పూడ్చక పోడంతో 2020, ఆ తరువాతి సంవత్సరాల్లో వచ్చిన వరదలకు వరద నీరు డయాఫ్రం వాల్‌పై పడి దెబ్బతిన్నది. పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన ఆనకట్ట స్పిల్‌వేకి ఎంతటి ప్రాధాన్యత ఉంటుందో, డయాఫ్రమ్ వాల్ కూడా అంతే కీలక మైనది. ఇవి రెండూ ప్రాజెక్టుకు జీవనాడులు. 50 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా బయటికి పంపేందుకు స్పిల్‌వే ఉపకరిస్తే, డయాఫ్రమ్ వాల్ నదీగర్భంలో ఊట కిందకు రాకుండా నిలువరిస్తుంది. ఎగువ కాపర్ డ్యామ్‌లోని ఖాళీలను సకాలంలో పూడ్చని కారణంగానే డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని, హైదారాబాద్ ఐఐటీ నిపుణుల బృందం స్పష్టం చేసింది. దిగువ కాపర్ డ్యామ్ పనుల్లో ఆలస్యం మూలంగానే ప్రధాన ఆనకట్ట వరకు వరద ముంచెత్తిందని, కేంద్ర సంస్థల హెచ్చరికలను పెడచెవిన పెట్టారని, పోలవరం ప్రాజెక్టు అథారిటీ కూడా చివాట్లు పెట్టింది. జగన్ చేతకాని తనానికి ప్రాజెక్టులో అత్యంత కీలకమైన స్పీల్‌వేకు రక్షణగా రూ.81 కోట్లతో నిర్మించిన గైడ్ బండ్ కుంగిపోయింది. కట్టిన ఏడాదిలోనే గైడ్‌బండ్ కుంగితే అదో చిన్న సమస్యగా తేల్చారు. అట్లాగే పని చేతకాని వారికి ప్రగల్భాలు ఎక్కువని.. పోలవరం ప్రాజెక్టు కలను 2021 జూన్ నాటికి నిజం చేస్తామని గొప్పలు చెప్పారు. తర్వాత 2022 ఖరీఫ్ నాటికి పోలవరం నీళ్లు పారిస్తామని ప్రగల్భాలు పలికారు. తర్వాత ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమించి 2023 ఖరీఫ్‌నాటికి పోలవరాన్ని పూర్తి చేస్తామని సీఎం జగన్‌రెడ్డి నిండు శాసనసభలో ప్రకటించారు. ఈవిధంగా పోలవరంపై మారీచుడిని మించిన మాయావితనంతో మొదటినుండి ప్రజలను మాయచేసారు.

ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును మాజీ సీఎం జగన్ మూర్ఖత్వం, అహంకారంతో సర్వనాశనం చేసిన పరిస్థితి, సీఎం చంద్రబాబును ఎంతో ఆవేదనకు గురి చేసింది. సీఎంగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబు తొలిసారి పోలవరం ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో కలియదిరిగి ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యాం, డయాఫ్రం వాల్‌తోపాటు 22, 23 గేట్ల దగ్గర నుండి ప్రాజెక్టును పరిశీలించారు. ఎడమగట్టు దగ్గర కుంగిన గైడ్‌బండ్ ప్రాంతానికి వెళ్లారు. గ్యాప్-3 ప్రాంతం, ఎగువ కాఫర్ డ్యాం ప్రాంతాన్ని చూసారు. మొత్తం ప్రాజెక్టును, డయాఫ్రం వాల్ దెబ్బతిన్న ప్రాంతాన్ని సందర్శించి ఐదేళ్ల తన కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారంటూ తీవ్ర ఆవేదన చెందారు. 2014-19 మధ్య 72శాతం మేర పనులు పూర్తి చేశాం. గతంలో నేను సీఎంగా మొత్తం 30సార్లు ప్రాజెక్టును సందర్శించాను. నా మనసంతా ప్రాజెక్టుపైనే ఉండేది. పోలవరం పూర్తయితే 7.2 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించడం, 23.5 లక్షల ఎకరాలను స్థిరీకరించడం, 28.5 లక్షలమందికి దాహార్తిని తీర్చడం, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి సాధ్యమవుతుంది. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేసుకోగలిగితే రాష్ట్రానికి కరవనేది లేకుండా చేయొచ్చని 45.72 మీటర్ల ఎత్తుతో 194 టీఎంసీల నీటిని నిల్వ ఉంచేలా ప్రాజెక్టుకు డిజైన్ చేశామని, 194 టీఎంసీల నీళ్లు ప్రాజెక్టులో నిల్వ ఉంచుకుంటే వరద నీటితో కలిపి 320 టీఎంసీల నీటిని వాడుకోవడానికి, ప్రాజెక్టులో నిల్వ చేసిన నీటిలో 99 శాతం వాడుకునే అవకాశం ఉందని.. నా మనసంతా పోలవరం ప్రాజెక్టుపైనే ఉందని బాధ్యతగల ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎంతో బాధ పడ్డారు. డయాఫ్రం వాల్‌పై తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.446 కోట్లు కాగా, జగన్ నిర్వాకం వల్ల ప్రస్తుతం డయాఫ్రమ్ వాల్ రిపేరు చేయడానికి రూ.447 కోట్లు కానున్నది. అయినా పూర్తిస్థాయిలో బాగవుతుందనే నమ్మకం లేదు. సమాంతరంగా కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలంటే రూ.990 కోట్లు ఖర్చు కానుంది. ఎగువ కాఫర్ డ్యాం, దిగువ కాఫర్ డ్యామ్ రూ.550 కోట్లతో నిర్మాణం జరిగింది. ఇవన్నీ చక్కదిద్దాలంటే ఎన్ని వేల కోట్లు కావాలో ఇప్పటికీ అధికారుల వద్ద నిర్దిష్టమైన లెక్కలు లేవు. ఏదేమైనా పూతకు ముందే పురుగు పట్టినట్లు పోలవరాన్ని పొట్టన పెట్టుకొన్న జగన్ ఐదు కోట్ల ఆంధ్రులకు తీరని ద్రోహం చేశారు. ఏపీకి బహుళ ప్రయోజనాలు చేకూర్చే పోలవరం భవిష్యత్‌ను అన్ని విధాలా అనిశ్చితిలోకి నెట్టిన జగన్ రైతాంగంతోపాటు, యావత్ రాష్ట్ర ప్రజానీకం ఉసురు పోసుకున్నారు. ఇంతటి వినాశనానికి ఒడిగట్టిన పాపం జగన్‌రెడ్డి అనుభవించకపోరు. ■

ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును మాజీ సీఎం జగన్ మూర్ఖత్వం, అహంకారంతో సర్వనాశనం చేసిన పరిస్థితి, సీఎం చంద్రబాబును ఎంతో ఆవేదనకు గురి చేసింది. సీఎంగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబు తొలిసారి పోలవరం ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో కలియదిరిగి ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యాం, డయాఫ్రం వాల్‌తోపాటు 22, 23 గేట్ల దగ్గర నుండి ప్రాజెక్టును పరిశీలించారు. ఎడమగట్టు దగ్గర కుంగిన గైడ్‌బండ్ ప్రాంతానికి వెళ్లారు. గ్యాప్-3 ప్రాంతం, ఎగువ కాఫర్ డ్యాం ప్రాంతాన్ని చూసారు. మొత్తం ప్రాజెక్టును, డయాఫ్రం వాల్ దెబ్బతిన్న ప్రాంతాన్ని సందర్శించి ఐదేళ్ల తన కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

చైతన్యరథం

## కష్టాలు వింటూ... కన్నీళ్లు తుడుస్తూ!

# మీ వెంట నేనున్నానంటూ 'ప్రజాదర్బార్'లో లోకేష్ భరోసా







మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర మానవ వనరులు,ఐటీ, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ కష్టాల నుంచి ప్రజలకు సాంత్వన కలిగిస్తోంది. ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగా ఉండవల్లి నివాసానికి చేరుకుని యువనేతకు తమసమస్యలు చెప్పుకుంటున్నారు. ప్రజలు చెబుతున్న సమస్యలను సావధానంగా వింటున్న యువనేత లోకేష్ వారందరికీ మనో ధైర్యాన్నిస్తూ మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేకయంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివసించే ఉండవల్లి నివాసంలోనే లోకేష్ ఉంటున్నారు. సాధారణంగా సీఎం నివాసంవద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఉంటుంది. గతంలో జగన్ నివాసం వద్ద అయితే దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల మేర రోడ్డునే బ్లాక్‌చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే చంద్ర బాబు నివాసంవద్ద ప్రజలకు ఎటువంటి ఆంక్షలు లేవు. వందలమంది ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ఉండవల్లి నివాసానికి విచ్చేసినప్పటికీ ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి లోకేష్ ప్రతిఒక్కరినీ కలుసుకునివారి సమస్యలు వింటున్నారు. మంగళగిరి ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో చెప్పిన మాటను ప్రజాదర్బార్ ద్వారా నిరూపిస్తున్నారు.మంగళవారం ఉదయం కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు లోకేష్‌ను కలుసుకుని తమసమస్యలు చెప్పుకున్నారు.

మంగళగిరికి చెందిన 70 ఏళ్ల గుండూరు వెంకట సుబ్బమ్మ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి సుందరయ్యనగర్‌కు చెందిన బి.దుర్గాప్రసాద్ తమకు ఇంటిపట్టా ఇప్పించడంతో పాటు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంగళగిరి 19వ వార్డుకు చెందిన చిల్లపల్లి వీరమ్మ తల్లిలేని తన మనవడి చదువుకు ఆర్థికసాయం చేయాలని విజ్ఞప్తిచేశారు. తొలగించిన ఒంటరి మహిళ పెన్షన్‌ను పునరుద్ధరించాలని మంగళగిరి 12వ వార్డుకుచెందిన టి.జయమణి కోరారు. చేనేత కార్మికురాలైన తనకు ఇంటి స్థలం మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరి కొప్పురావు కాలనీకి చెందిన గంజి లత విజ్ఞప్తిచేశారు. మీ-సేవ వ్యవస్థపై ఆధారపడిన వారికి తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మీ-సేవ సంస్థ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో నిరసన సందర్భంగా,రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులపై నమోదుచేసిన 1600 కేసులను రద్దు చేయాలని ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు.. నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయుష్మాన్ హెల్త్ క్లినిక్‌లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయడం తోపాటు, 23 శాతం వేతన సవరణ, 9నెలల జీతాల బకాయిల చెల్లింపు వంటి సమస్యలను పరిష్కరించాలని ఏపీఎంసీఏ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.బీటెక్ చదివిన తన కుమారుడికి ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.దుర్గామల్లేశ్వరి కోరారు.ఆయాసమస్యలను విన్న నారా లోకేష్.. సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.


























# ఈవీఎంలపై జగన్‌రెడ్డి యు టర్న్

అమరావతి, చైతన్యరథం: ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఇచ్చిన దిమ్మతిరిగే ఫలితాలతో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన వైసీపీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి ఇప్పుడు కొత్త రాగాన్ని అందుకున్నారు. ఈవీఎంల విశ్వసనీయతపై అనుమానాలను వ్యక్తం చేస్తూ మంగళవారం ట్వీట్ చేశారు. దేశంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరిగితేనే న్యాయం జరుగుతుందంటూ ఒక ఉపదేశం ఇచ్చారు. ఇదే జగన్‌రెడ్డి 2019లో ఈవీఎంల ద్వారావే గెలిచారు. ఆ తర్వాత మాట్లాడుతూ ఈవీఎంల విశ్వసనీయతను ఎవ్వరూ ప్రశ్నించకూడదని సెలవిచ్చారు. ఈవీఎంలపై నొక్కిన ప్రతి ఓటు కచ్చితంగా వేసిన పార్టీకే వెళ్తుందని, అందుకు వీవీప్యాట్లే సాక్ష్యాలని మీడియా మైకుల ముందు గొంతు చించుకొని మరీ చెప్పారు. కానీ ఐదేళ్ల తర్వాత అదే జగన్‌రెడ్డి మాట మార్చారు. మాట మార్చను..మడమ తిప్పను అని గొప్పలు చెప్పుకునే జగన్‌రెడ్డి మరోసారి మాట తప్పారు. ఇంతకంటే దిగజారడానికి ఇంకేమీ లేదని అనుకున్నప్పుడల్లా మరింత దిగజారిపోయినట్లుగా జగన్‌రెడ్డి వ్యవహరించారు. మాట మార్చడం జగన్‌రెడ్డికి కొత్తేంకాదు. అమరావతి రాజధాని విషయంలోనూ అదే చేశారు. అమరావతినే రాజధానిగా కొనసాగిస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్‌రెడ్డి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. అయితే జగన్‌రెడ్డి యూ టర్న్ ఎందుకు తీసుకున్నారు?

## ఎన్నికలకు ముందే ఓటమి సంకేతాలు

తన ఐదేళ్ల ప్రజా వ్యతిరేక పాలన వల్ల ఎన్నికల్లో ఓటమి ఖాయమని జగన్‌రెడ్డికి ముందే అవగతమైంది. టీడీపీతో జనసేన పొత్తు పెట్టుకోకుండా, వీరిద్దరూ కలిసి ఎన్డీయే లో భాగస్వాములు కాకుండా అడ్డుకునేందుకు అనేక రకాల ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదు. దీంతో ఎన్నికల్లో తామే గెలుస్తామంటూ ఊరుపేరు లేని సంస్థలతో తప్పుడు సర్వేలు చేయించి తన బ్లూ మీడియా ద్వారా ప్రజలను ప్రభావితం చేయాలని చూశారు. అయినప్పటికీ ప్రజలు వాటిని నమ్మలేదు. చివరి ప్రయత్నంగా ఎన్నికల్లో హింసను ప్రేరేపించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తనకు అనుకూలంగా ఓటింగ్ చేయించుకొని బొటాబోటి మెజార్టీతోనైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే కుట్ర చేశారు. అయితే కొంత ఎన్నికల సంఘం చర్యలకు తోడు, అంతకు మించి టీడీపీ, జనసేన, బీజేపీ కేడర్ ప్రాణాలకు తెగించి ఓటింగ్ సక్రమంగా జరిగేలా చూశారు. ప్రజలు కూడా పూర్తి చైతన్యంతో కొన్ని నియోజకవర్గాల్లో వైసీపీ గొడవలు సృష్టించినా వాటిని పట్టించుకోకుండా వచ్చి ఓటు వేశారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి ఎన్నికల సమయానికే చాలా చోట్ల వైసీపీ కేడర్ డీలా పడిపోయింది. అందువల్లే జగన్‌రెడ్డి ఆశించినంతగా అత్యధిక నియోజకవర్గాల్లో హింసను ప్రేరేపించలేకపోయారు. ఐదేళ్ల అరాచక ప్రభుత్వాన్ని పంటి బిగువున భరించిన ప్రజలు ఉప్పెనలా కదలి ఓటు వేశారు. దేశంలోనే అత్యధిక పోలింగ్ ఏపీలో నమోదైంది. పోలింగ్ జరిగిన తీరును బట్టి టీడీపీ కూటమిదే విజయమని ఖాయమైపోయింది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించబోతోందని ప్రశాంత్ కిశోర్, యోగేంద్ర యాదవ్ లాంటి ప్రముఖ ఎన్నికల విశ్లేషకులు అందరూ చెప్పారు. జగన్‌రెడ్డికి కూడా అది అర్థమయిపోయింది.




- మాట మార్చి మరింత దిగజారిన వైసీపీ అధినేత
- నైరాశ్యంలో ఉన్న క్యాడర్‌ను మభ్యపెట్టే ప్రయత్నం
- తద్వారా పార్టీని రక్షించుకోవాలనే తాపత్రయం
- అబద్ధాలు వల్లె వేయడాన్ని అలవాటుగా మార్చుకున్న జగన్‌రెడ్డి
- వైసీపీ అధ్యక్షుడిని నమ్మని ఏపీ ప్రజలు

## వైసీపీ కేడర్‌లో నైరాశ్యం

ఎన్నికల సమయానికే డీలా పడిపోయిన పార్టీ కేడర్... ఘోరమైన ఫలితాలు వస్తే ఎంత నైరాశ్యంలోకి వెళతారనే భయం జగన్‌కు పట్టుకుంది. పోలింగ్ పూర్తయిన నాలుగు రోజుల పాటు వైసీపీ క్యాంప్‌లో కదలిక లేదు. వైసీపీ కేడర్‌లో ఉత్సాహం లేదు. ఓటమి ఖాయమనే భావనలోకి వెళ్లిపోయారు. కేడర్‌కు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వలేదనే విమర్శలు వైసీపీ అధిష్టానం..ముఖ్యంగా జగన్‌పై ఉన్నాయి. వలంటీర్ల, సచివాలయ ఉద్యోగులతో సమాంతర వ్యవస్థను నిర్మించుకొని జగన్..ఆయన చుట్టూ ఉన్న కొద్దిమంది నేతలు వేల కోట్ల రూపాయలు దండుకున్నారే తప్ప పార్టీ కేడర్‌ను పట్టించుకోలేదని, వారికి విలువ ఇవ్వలేదనే కోపం వారిలో ఉంది. దానికి తోడు పార్టీ కూడా ఓడిపోతుండడంతో వారిలో పూర్తి నైరాశ్యం కమ్ముకుంది. ఈ పార్టీలో ఉండడం దండగ అనే భావనకు వచ్చారు. ఎన్నికల ముందే చాలా మంది నాయకులు, కేడర్ పార్టీని వీడివెళ్లగా...ఓటమి తర్వాత దానికి మించి పెద్దఎత్తున నేతలు, కేడర్ పార్టీని వదిలేస్తారనే భయం జగన్‌రెడ్డికి కల్గింది. దీంతో కొత్త వ్యూహానికి తెరలేపారు. పోలింగ్ జరిగిన నాలుగు రోజులు తర్వాత నుండి సోషల్ మీడియాలో, తన అనుకూల బ్లూ మీడియాలో తాము గెలవబోతున్నామంటూ పెద్ద క్యాంపెయిన్నే నడిపారు. ఈ క్యాంపెయిన్ను ముందుకు తీసుకెళ్లడం కోసం పెయిడ్ ఆర్టిస్టులైన వేణుస్వామి లాంటి జ్యోతిష్కులు, కె.నాగేశ్వర్ లాంటి ఎనలిస్టులను ఉపయోగించు కున్నారు. వీళ్లు ఎంత ప్రచారం చేసినా ప్రజలైతే నమ్మలేదు. కానీ వీరి అసలు లక్ష్యం కేడర్‌ను నమ్మించడం... కుదిరితే ప్రజలను కూడా బుట్టలో వేయడం. ఈ క్యాంపెయిన్ తర్వాత వైసీపీ కేడర్‌లో కొంత ఉత్సాహం వచ్చింది. నిజంగానే తాము గెలుస్తామా అనే ఆశ వారికి కలిగింది. దీంతో చాలా మంది బెట్టింగ్‌లకు కూడా దిగారు. అందరిలో కాకపోయినా సగం మంది కేడర్‌లోనైనా ఈ క్యాంపెయిన్ ద్వారా నమ్మకాన్ని కల్గించగలిగారు. అయితే వాస్తవ ఫలితాలు వేరుగా ఉంటాయని జగన్‌రెడ్డికి తెలుసు. గెలుస్తామని ఇంతగా నమ్మిన కేడర్ ఘోర పరాజయంతో మరింత నైరాశ్యంలోకి వెళ్లే అవకాశముంది. ఇది కూడా జగన్‌రెడ్డికి తెలుసు. అందుకే తనకు అలవాటయిన అబద్దాలను మరోసారి వల్లెవేసి కేడర్‌ను మభ్య పెట్టవచ్చుననే భావనకు వచ్చారు. అందుకోసమే ఫలితాలు వస్తుండగానే ప్రెస్‌మీట్ పెట్టి ఏదో జరిగింది...ఆధారాలు లేవంటూ ఒక చర్చను ముందుకు తోశారు.

## ఈవీఎంలపై నెపం

డీలా పడ్డ, నైరాశ్యంలో మునిగిపోయిన కేడర్.. పార్టీని వీడతారనే భయంలో.. జగన్‌రెడ్డి అండ్ బృందం ఒక వ్యూహాన్ని ఎన్నికలు ముగిసిన వెంటనే రచించుకున్నారు. ఆ వ్యూహంలో భాగంగానే వరుసగా తన కేడర్‌కు కూడా అబద్దాలు చెబుతూ మభ్యపెట్టుకుంటూ వచ్చారు. అది నమ్మి వేల కోట్ల రూపాయలు బెట్టింగ్లలో పోగొట్టుకున్న వైసీపీ అభిమానులు లక్షల్లో ఉన్నారు. అయినప్పటికీ వారిని మరింత మభ్యపెట్టి తన పార్టీపైన విశ్వాసం చెదరకుండా ఉండేందుకు ఈవీఎంలపై వివాదాన్ని ప్రారంభించారు. మనం గమనిస్తే ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుండి వైసీపీ నేతలు, వారి పెయిడ్ ఆర్టిస్టులు, వారి కునుసన్నల్లో ఉండే సోషల్ మీడియా, బ్లూ మీడియా ఈవీఎంలపై అనుమానాలను కల్గిస్తూ పెద్ద ఎత్తున ప్రచారం చేయడం ప్రారంభించారు. ఏదో జరిగింది... అధారాలు లేవంటూ జగన్‌రెడ్డి అనుమానాలు కల్గిస్తే...ఈవీఎంల వల్లే అది జరిగిందనే ప్రచారాన్ని మిగిలిన వారంతా చేయడం ప్రారంభించారు. ఈ ప్రచారం రోజూ కొనసాగుతూనే ఉంది. ఈ ప్రచారానికి మరింత ఊతమిచ్చేలా చివరకు జగన్‌రెడ్డి కూడా ట్వీట్ చేశారు. అయితే ఈ ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలెవ్వరూ నమ్మడం లేదు. జగన్‌రెడ్డి, తన బ్లూ మీడియా చెప్పిన అబద్దాలను విని విని ప్రజలంతా విసిగిపోయి ఉన్నారు. కేడర్‌లో కూడా చాలా వరకు పునరాలోచన ప్రారంభమైంది. అయితే కొంతమంది మాత్రం ఇంకా గుడ్డిగా జగన్ను నమ్ముతున్నారు.వారు కూడా చేజారిపోతారనే భయంతోనే జగన్‌రెడ్డి ఈవీఎంల వివాదాన్ని ముందుకు తెచ్చారు. అందర్నీ అన్ని వేళలా మోసం చేయలేమనేది జగన్ కూడా వర్తిస్తుంది. ఆ మోసాన్ని కేడర్ కూడా గుర్తించేరోజులు దగ్గరల్లోనే ఉన్నాయి.

## ఇప్పుడే ఎందుకు జగన్ ట్వీట్

జగన్‌రెడ్డి ఓడిపోయిన తర్వాత ఆయన చేసిన పాపాలు వరుసగా బయటకు వస్తున్నాయి. 500 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసి రుషికొండ మాయా మహల్ కట్టుకున్నారని టీడీపీ ఆధారాలతో సహా బయట పెట్టింది. అలాగే కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసి తాడేపల్లి ప్యాలెస్‌ను నిర్మించుకున్నారని కూడా టీడీపీ వెల్లడించింది. దీనికితోడు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జగన్‌రెడ్డి చేసిన ద్రోహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బట్టబయలు చేయడంతో జగన్ ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. దీంట్లో నుండి బయటపడడానికి, తన తప్పుల మీద చర్చను పక్కదారి పట్టించేందుకు కూడా ఉపయోగపడుతుందని.. ఒక దెబ్బ రెండు పిట్టలను కొట్టవచ్చుననే దుర్బుద్ధితో జగన్‌రెడ్డి మంగళవారం నాడే ఈవీఎంలపై వివాదాన్ని సృష్టించారు. అయితే ప్రజలు అంత అమాయకులేమీ కాదు.

# రైతు బజార్లలో కొనుగోలు ధరకే టమాటా విక్రయాలు

### - ధరలు పెరుగుతుండటంతో ప్రభుత్వ నిర్ణయం



అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా టమాటా ధరలు పెరిగిపోతుండటంపై ప్రభుత్వం అప్రమత్తమయింది. ఈ విషయంపై మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం సమీక్ష నిర్వహించారు. రిటైల్ మార్కెట్లో కిలో టమాటా ధర రూ.65 నుంచి రూ.75 పలుకుతుండగా.. రైతు బజారులో కిలో రూ.54 ఉందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల్లో టమాటా సాగు లేకపోవడం, చిత్తూరు జిల్లాలో మాత్రమే ఉత్పత్తి కారణంగా డిమాండ్ పెరిగినట్టు వెల్లడించారు. వర్షాల ప్రభావంతోనూ ధర పెరిగినట్టు అంచనా వేస్తున్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా చిత్తూరు జిల్లాలోని మార్కెట్ల నుంచి టమాటా కొనుగోలు చేసి రైతు బజార్లలో విక్రయించాలని నిర్ణయించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లోని మార్కెట్ల నుంచి దాదాపు 30 టన్నుల టమాటా కొనుగోలు చేసి గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని రైతు బజార్ల ద్వారా కొనుగోలు ధరలకే విక్రయించనున్నట్టు చెప్పారు. టమాటా కొనుగోళ్ల కోసం ప్రతి జిల్లా అధికారి ఆధీనంలో రూ. 5లక్షలతో రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేసినట్టు మార్కెటింగ్ శాఖ సీఈవో తెలిపారు.

# కొల్లు రవీంద్రను మర్యాద పూర్వకంగా కలిసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలోని బీసీ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడమే అసలైన పదవులని గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. ఈ మేరకు విజయవాడలోని మంత్రి కొల్లు రవీంద్ర ఇంటికి వచ్చిన మంత్రి సవిత మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రులుగా ఎన్నికైనందుకు ఒకరినొకరు ఆత్మీయంగా సత్కరించారు. రాష్ట్రంలోని బీసీల బతుకుల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా రానున్న ఐదేళ్లు పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీల అమలు, బీసీ మేనిఫెస్టో అమలు గురించి చర్చించారు. అదే సమయంలో పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ వెన్ను చూపక జగన్ రెడ్డి అరాచకాలపై పోరాడిన ప్రతి బీసీ బిడ్డకి న్యాయం చేయాలన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో బీసీ సంక్షేమాన్ని, బీసీల అభివృద్ధి అభ్యున్నతిని సర్వనాశనం చేశారన్నారు. కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి ఉపాధి లేకుండా చేశారన్నారు. టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని, బీసీలందరినీ అభివృద్ధి బాటలో నడిపేందుకు కలిసి పని చేద్దామన్నారు. కార్యక్రమంలో బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి



వీరంకీ వెంకట గురుమూర్తి, జోనల్ కో ఆర్డినేటర్లు పూతి కోటేశ్వరరావు, తమ్మిశెట్టి రమాదేవి, చంద్రశేఖర్ యాదవ్, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్తాన్ని జుర్రుకున్న జలగ ఈ జగన్‌రెడ్డి

- విలాసాల కోసం ప్రజల సొమ్మును దారబోసిన వ్యక్తి పేదల మనిషి ఎలా అవుతాడు?
- ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించేందుకు లేని నిధులు విల్లాసూట్ రూమ్స్ నిర్మించుకునేందుకు వచ్చాయా?
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రజల సొమ్ము వెచ్చించి రూ.500 కోట్లతో నిర్మించిన రుషికొండ భవనాల రహస్యాలు బహిర్గతం కావడంతో వైసీపీ నాయకులు కుప్పిగంతులు వేస్తున్నారని, వారి పాపాలను కప్పిపెట్టుకునేందుకు దేశప్రధాని, రాష్ట్రపతిపైకి ఈ నెపాన్ని నెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. ప్రజల రక్తాన్ని జలగలా జుర్రుకున్న ఈ జగన్మోహన్‌రెడ్డి... తన జల్సాల కోసం రూ.500 కోట్లు ఖర్చు చేసి అత్యంత ఖరీదైన విల్లాలు రహస్యంగా నిర్మించారంటే అతను పేదలపక్షపాతి ఎలా అవుతాడు? అని నిలదీశారు. అనుమతి లేదని, చట్ట విరుద్ధమని అమరావతిలోని ప్రజావేదికను కూల్చేసిన జగన్మోహన్‌రెడ్డి... రుషికొండపై అక్రమంగా నిర్మించిన రాజమహల్‌కు మాత్రం అనుమతులు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 'ప్రెసిడెన్షియల్ సూట్‌రూమ్స్, విల్లాసూట్ రూమ్స్ నిర్మించింది పర్యాటక అవసరాల కోసమా? నిజంగా ప్రధాని, రాష్ట్రపతి లాంటి వారి కోసమే అయితే.. ఇన్నాళ్లా వివరాలు గుట్టుగా ఎందుకుంచారు? నిజంగా ప్రధానుల కోసమే అయితే నిర్మాణానికి అనుమతులు తీసుకునే సమయంలో ఆ విషయం ఎందుకు పేర్కొనలేదు.? ప్రజలపై చెత్త పన్ను పేరుతో వందల రకాల పన్నులేసి, ఆర్టీసీ, విద్యుత్,



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మన్నవ మోహనకృష్ణ

పెట్రోల్ డీజిల్ ధరల భాదుడుతో వారి రక్తాన్ని పీల్చి పిప్పి చేసి.. ఇలాంటి భారీ ప్యాలెస్లు నిర్మించుకునే వ్యక్తి పేదల మనిషా? పేదల మనిషినని చెప్పుకుంటూ తిరిగే జగన్‌రెడ్డి అసలైన పెత్తందారీ. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించిన మంగళగిరిలోని ఎయిమ్స్ ఆస్పత్రికి రూ.5 కోట్లు ఖర్చు చేసి తాగునీరు ఇవ్వడానికి చేతులు రాలేదు కానీ రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.100 కోట్లు విడుదల చేయకపోవడంతో పేదలకు వైద్యం నిలిచిపోయింది. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను రద్దు చేసిన జగన్‌రెడ్డి... తన కోసం ప్యాలెస్ కట్టుకోవడం సిగ్గుచేటు. పేదలకు చేసిన వంచన జీవితాంతం వెంటాడుతుందనే విషయం జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలి' అని మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.

# గెలుపు కోసం శ్రమించిన కూటమి కార్యకర్తలకు కృతజ్ఞతలు

- చరిత్రలో నిలిచిపోయే గౌరవాన్ని ప్రజలు ఇచ్చారు
- వేమిరెడ్డి వల్ల పదవికి గౌరవం వచ్చింది
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్ వెల్లడి

నెల్లూరు (చైతన్యరథం): జిల్లాలో చరిత్రలో నిలిచిపోయే గౌరవాన్ని ప్రజలు ఇచ్చారని, గెలుపు కోసం శ్రమించిన కూటమి కార్యకర్తలకు, ప్రజలకు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్ వెల్లడించారు. రాజకీయాల్లోకి రాకముందే, పేదల కోసం విద్యావైద్యం నీటిని అందించిన కుటుంబం వేమిరెడ్డి కుటుంబం అని కొనియాడారు. వేమిరెడ్డి వల్ల పదవికి గౌరవం వచ్చిందని వ్యాఖ్యానించారు. మంగళవారం నగరంలోని వీపీఆర్ కన్వెన్షన్ హాల్‌లో కోవూరు నియోజకవర్గ ఆత్మీయ సమావేశం టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ... 'విజయం తర్వాత కార్యకర్తలను మర్చిపోకుండా వారి కష్టాన్ని గుర్తించి ఆత్మీయ సమావేశం నిర్వహించడం సంతోషకరం. సహజంగా ఒక పదవి వల్ల వ్యక్తికి గౌరవం వస్తుంది. కానీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వల్ల పదవికి గౌరవం వచ్చింది. రాజకీయాల్లోకి రాకముందే పేద ప్రజల కోసం విద్యా వైద్యం తాగునీటిని అందించిన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాకతో జిల్లాలో పది కి పది గెలవటానికి మరింత బలం చేకూరింది. నెల్లూరు జిల్లాలో పదికి పది స్థానాలు గెలిపించారంటే ఈ ప్రభుత్వం పై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవాలి. నెల్లూరు జిల్లా ఎమ్మెల్యేలు ప్రజలకు ఎప్పుడు



అండగా ఉంటారు. ప్రజలకు చేరాల్సిన సంక్షేమాన్ని వారి ఇళ్లకే చేరుస్తారు. చంద్రబాబు పెన్షన్లు తీసేస్తారు అని అపోహలు సృష్టించారు. దానికి భిన్నంగా అధికారం చేపట్టిన వెంటనే పింఛన్లు పెంచిన వ్యక్తి చంద్రబాబు. కబ్జాలకు గురయ్యే విధంగా ఉన్న ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేశారు. రాబోయే రోజుల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వల్ల జిల్లా లో ఎన్నో మంచి పనులు జరగబోతున్నాయి. నెల్లూరు జిల్లా ప్రజలు చరిత్రలో నిలిచిపోయే గౌరవాన్ని ఇచ్చారు. అందులో కోవూరు ది సింహభాగం. సమిష్టిగా పనిచేసి గెలుపుకు కారణమైన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.' అని అజీజ్ వ్యాఖ్యానించారు. సమావేశంలో మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోడూరు కమలాకర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖమంత్రికి అభినందనలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్య కుమార్‌యాదవ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా అనంతపురం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపీలు బి.కె పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, తదితరులు.

## కోడుమూరులో విద్యార్థులకు పుస్తకాలు, కిట్లు పంపిణీ



మండల ప్రజా పరిషత్ పసుపుల గ్రామం నందు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మంగళవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాడు ఈవీఎంలపై సంతృప్తి... నేడు అసంతృప్తి

- రుషికొండ మాయమహల్ రహస్యల నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకే ఈవీఎంలపై ఆరోపణలు
- జగన్మోహన్ రెడ్డిపై మండిపడ్డ ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్



విజయవాడ (చైతన్యరథం): ప్రజాతీర్పుతో మొదలైన ప్రజాపరిపాలన చూసి బెంబేలెత్తుతున్న జగన్‌రెడ్డి... ఉన్న 10 మంది ఎమ్మెల్యేలు సైతం పార్టీ నుంచి జారిపోకుండా ఉండేందుకు అధికారపక్షంపై అడ్డగోలు ఆరోపణలు చేయడం మొదలుపెట్టారని, 2019 ఎన్నికల అనంతరం ఈవీఎంల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన జగన్... నేడు అదే ఈవీఎంలపై ఆరోపణలు చేయడం తగదని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. ఈవీఎంలపై అనుమానం వ్యక్తం చేస్తూ మంగళవారం ఎక్స్ వేదికగా జగన్ చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ నెట్టెం రఘురామ్ రీట్వీట్ చేశారు. అధికారంలోకి ఉన్నప్పుడు గుర్తుకురానీ ప్రజాస్వామ్య విలువలు ఓడిపోగానే గుర్తుకు వచ్చాయా? అంటూ ఎద్దేవా చేశారు. ప్రజా సొమ్ముతో జల్సాలు చేసే జగన్... తాడేపల్లిలోని ఇంటి కోసం 50 కోట్ల రూపాయాల ప్రభుత్వ ధనంతో కొనుగోలు చేసిన ఫర్నీచర్‌ను ఇప్పటికి ప్రభుత్వానికి సరెండర్ చేయకుండా తన వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. తాన విలాసాల కోసం రూ.500 కోట్ల ప్రజాధానాన్ని దారపోసి రుషికొండపై నిబంధనలు బేఖాతర్ చేస్తూ నిర్మించిన మయామహల్ రహస్యలు బయటకు పొక్కడంతో ఈ విషయాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్... ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఎన్ని మాయ మాటలు చెప్పిన ఇకపై వైసీపీ వారి మాటలు వినేందుకు ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. ప్రజలను నిత్యం మభ్యపెట్టాలనే ప్రయత్నం చేస్తే... ఈ రాష్ట్రం నుంచి వైసీపీని ప్రజలే తన్ని తరిమేస్తారని నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికైన ఓటమికి గల కారణాలు విశ్లేషించుకుంటే మంచిదని నెట్టెం హితవు పలికారు.

# జిల్లా మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత శుభాకాంక్షలు

- కౌకుంట్లలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన సునీత
- ధర్మవరంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి ఘన స్వాగతం
- పరిటాల సునీతను ఆప్యాయంగా పలుకరించిన మంత్రులు





రాప్తాడు (చైతన్యరథం): ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలకు కీలకమైన శాఖలు రావడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లాకు వచ్చిన పయ్యావుల కేశవ్ ను, అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా జిల్లాకు వచ్చిన సత్యకుమార్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలోని మంత్రి నివాసంలో పయ్యావుల కేశవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పదవి రావడం పట్ల అభినందనలు తెలియజేశారు. పయ్యావుల కేశవ్ గారు మంత్రి కావడం సంతోషంగా ఉందని.. అయన జిల్లాకు మెరుగైన సేవలు అందిస్తారని అశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి జిల్లాకు వచ్చిన సత్యకుమార్ కు పరిటాల సునీత ఘనస్వాగతం పలికారు. సత్యకుమార్, పరిటాల శ్రీరామ్ ఇతర ఎమ్మెల్యేలతో కలసి అనంతపురం నుంచి ధర్మవరం వరకు భారీ ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపు ధర్మవరం చేరుకున్న తర్వాత పరిటాల సునీత అక్కడికి వెళ్లి దుర్గమ్మ దేవస్థానం దగ్గర సత్యకుమార్ కు స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మ దేవస్థానంలో జరిగిన పూజా కార్యక్రమాలలో సత్యకుమార్, పరిటాల శ్రీరామ్ గార్లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలకు కీలక శాఖలు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ముగ్గురు మంత్రులు వారి వారి శాఖలను సమర్థవంతంగా నడిపిస్తారన్నారు. వారు జిల్లాకు కూడా మెరుగైన సేవలందిస్తారని సునీత అన్నారు.

# ఎమ్మెల్యేలకు ఆదర్శంగా మంత్రి లోకేష్ ప్రజాదర్బార్

- మంత్రి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్ర శాసనసభ్యులు అందరికీ మంత్రి లోకేష్ చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా లోకేష్ చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఓటేసి గెలిపించిన ప్రజల సమస్యలు, కష్టాలు నేరుగా విని, పరిష్కారం చూపడంలో ఉన్న సంతృప్తి మరెక్కడా రాదన్నారు. ఇదే బాటలో కొత్త, పాత ఎమ్మెల్యేలంతా నడిస్తే కూటమి ప్రజా ప్రభుత్వానికి తిరుగు ఉండదన్నారు.మూడు దశాబ్దాలుగా చిలకలూరిపేట ప్రజలతో తన అనుబంధం కూడా అదే పంథాలో సాగుతుందన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని అయన నివాసంలో ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శేషవస్త్రంతో సత్కరించి తిరుమల శ్రీవారి ప్రసాదం అందించారు. అనంతరం మాట్లాడుతూ... ఈనెల 12వ తేదీ కూటమి ప్రభుత్వం కొలువుదీరిన రోజు నుంచి ప్రజలు అందరిలో మార్పు మొదలయింది అనే నమ్మకం కలిగించడంలో విజయవంతం అయ్యామని, వైసీపీకి తెలుగుదేశానికి మధ్య తేడా అదే అన్నారు.

# ఇసుక, గ్రావెల్ అక్రమాలపై చర్యలు తీసుకోండి

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశం



నెల్లూరు (చైతన్యరథం): సహజ వనరులను కొల్లగొట్టే గ్రావెల్ మాఫియా, శాండ్ మాఫియా ఆగడాలను అడ్డుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట మరియు బుచ్చిరెడ్డి పాలెం మండలాలకు చెందిన తహసీల్దార్లతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇసుక రీచ్‌లకు సంబంధించి ప్రభుత్వం విధివిధానాలు రూపొందించే వరకు నియోజకవర్గ పరిధిలోని ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తరలింపు నిలిపివేయాలన్నారు.

శాండ్ మాఫియా కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. అక్రమ మైనింగ్ మరియు అడ్డగోలు రియల్ ఎస్టేట్ అనుమతులపై అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అవకత వకలు, అవినీతి జరిగినట్లు తన దృష్టికి వస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో ఏ పార్టీ నేతలున్నా ఉపేక్షించవద్దని చెప్పారు. ప్రజలకు అందు బాటులో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు.

# లోకేష్ ను ఆదర్శంగా తీసుకున్న దామచర్ల జనార్ధన్



- నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక కార్యక్రమం

**ఒంగోలు (చైతన్యరథం) :** ప్రజా సమస్యలు తెలుసు కుంటూ నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వారికి అండగా నిలుస్తున్నారు. పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరిస్తూ భరోసా కల్పిస్తున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని ఆదేశాలు ఇవ్వడమే కాకుండా ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకు ప్రతిఒక్కరి నుంచి ఒపిగ్గా వింటున్నారు. తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారు. మంగళవారం సైతం పలువురు అశా వర్కర్స్, ఆర్ ఎమ్ పీలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తమ సమస్యలను జనార్ధన్ దృష్టికి తీసుకొచ్చారు. పార్టీ యువనేత నారా లోకేష్ తన నియోజకవర్గ ప్రజల కోసం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ ను ఆదర్శంగా తీసుకుని తాను సైతం నియోజకవర్గ ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నానని దామచర్ల వ్యాఖ్యానించారు. తమ నాయకుడు భరోసా కల్పిస్తుండటంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కార్యకర్తల అభివృద్ధి కోసమే పని చేస్తా - నియోజకవర్గ అభివృద్ధికి పూనుకుంటా !

- త్రిపురాంతకం అమ్మవారి బ్రిడ్జి, యర్రగొండపాలెం రహదారి నిర్మాణానికి కృషి చేస్తా
- టీడీపీ ఇన్చార్జి గూడూరిఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): కష్టపడి పనిచేసి, ఆర్థికంగా నష్టపోయిన కార్యకర్తలకు అండగా ఉంటా - మన పనులలో వైసీపీ వాళ్ళకి సహకరిస్తే ఊరుకునేది లేదు. త్రిపురాంతకం పట్టణంలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో టిడిపి కూటమి శ్రేణులతో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ... కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటానని, ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూరిస్తానని తెలిపారు. మూడు సంవత్సరాల నుండి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేశారు. ఇంకొంచెం కష్టపడి ఉంటే ఎమ్మెల్యే అయ్యేవాళ్ళం, 2029లో యర్రగొండపాలెంలో టీడీపీ జెండా ఎగురేద్దాం.. అప్పటిదాకా అహర్నిశలు కష్టపడతా యర్రగొండపాలెంలోనే ఉంటానని హామీ ఇచ్చారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీ కోవర్టులు మన కార్యకర్తలకు రెచ్చగొట్టే విధానం అవలంబిస్తారని దానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ఈవీఎంలపై ఆరోపణలు చేయడం తగదు

- నాడు సంతృప్తి వ్యక్తం చేసిన జగనే... నేడు అనుమానం వ్యక్తం చేయడమా?
- మండిపడ్డ టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు

ఏలూరు (చైతన్యరథం): ఈవీఎంలపై మాజీముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని, తాను గెలిస్తే ఈవీఎంలు బాగా పనిచేస్తున్నాయని... లేదంటే వాటిపై అనుమానాలు ఉన్నాయి అంటూ వ్యాఖ్యానించడం తగదని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు వ్యాఖ్యానించారు. ఈమేరకు మంగళవారం ఏలూరులో ఆయన మాట్లాడుతూ... ఈవీఎంలపై అనుమానం వ్యక్తం చేస్తూ జగన్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సరికాదని ఈ చర్యను తాము ఖండిస్తున్నామని అన్నారు. 2019 ఎన్నికల్లో ఇదే ఈవీఎంలతో జగన్ గెలిచారని అనాడు ఈవీఎంలపై ఎందుకు అనుమానం వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు. రుషికొండ ప్యాలెస్ అక్రమాల నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకే జగన్... ఈవీఎం మిషన్‌లపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా ప్రజాధనాన్ని దోచుకున్న జగన్ అండ్ కో నేడు ఎక్కడ తమ తప్పులు బయటపడతాయోనన్న భయంతోనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రుషికొండను బోడిగుండు చేసి అక్రమంగా నిర్మించిన ప్యాలెస్ పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. తాడేపల్లి ఇంటి కోసం ప్రభుత్వ సొమ్ముతో కొనుగోలు చేసిన ఫర్నీచర్ ను వెంటనే సరెండర్ చేయాలని గన్ని వీరాంజనేయులు డిమాండ్ చేశారు. నాడు కోడెల శివప్రసాద రావుపై ఫర్నీచర్ దొంగ అనే నెపాన్ని నెట్టి ఆయనను మానసికంగా హింసించి చంపేశారని, ఇప్పుడు తాడేపల్లి ఇంట్లో ఉన్న ఫర్నీచర్ విషయంలో ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నాడు కోడెలపై పెట్టిన కేసులే ఇప్పుడు జగన్ రెడ్డిపై పెట్టాలని గన్ని వీరాంజనేయులు కోరారు.



## ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుపై హర్షం వ్యక్తం చేసిన గళ్ళా మాధవి

- గుంటూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అడ్వకెట్లు, స్టాంప్ రైటర్లు, రైతులతో కలిసి సంబరాలు




గుంటూరు (చైతన్యరథం) : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రద్దు చేసినందుకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో అడ్వకెట్లు, స్టాంప్ రైటర్లు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం గుంటూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసినందుకు గళ్ళా మాధవి ఆధ్వర్యంలో థాంక్యూ సీఎం సార్ పేరుతో కృతజ్ఞతాభి కార్యక్రమం నిర్వహించారు. జగన్‌రెడ్డి తెచ్చిన టైటిల్ యాక్ట్ జీఓలను, పట్టాదారు పాస్ పుస్తకంపై జగన్ రెడ్డి ఫోటోలతో ఉన్న ప్రతులను చించివేసి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... రైతులకు, ప్రజలకు అనేక రకాలుగా నష్టాలు, ఇబ్బందులు కలిగే విధంగా భూ హక్కుల చట్టం అమలు చేసేందుకు గత ప్రభుత్వం ప్రయత్నం చేసినదని, ఈ చట్టం వలన రైతులకు, ప్రజలకు అనేక రకాలుగా ఇబ్బందులు ఉన్నాయని గ్రహించి ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ఈ చట్టాన్ని రద్దు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చుక్కపల్లి రమేష్, జీడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి, టీడీపీ రైతు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, రాళ్లబండి రామరాజు, రాజీవ్ ఆనంద్, కట్టా కాళిదాస్, ఓర్సు శ్రీను, బోడాల అశోక్ కుమార్, సింహాద్రి కనకాచారి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాడు కోడెలపై పెట్టిన కేసులే ఇప్పుడు జగన్ పై పెట్టాలి

- అనంతపురం ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ మహిళా నేత సంగా తేజస్విని



అనంతపురం (చైతన్యరథం) : చేయని తప్పుకు నిందలు మోపి మానసికంగా హింసించి మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావును నాటి వైసీపీ ప్రభుత్వం పొట్టనబెట్టుకుందని, ఫర్నీచర్ విషయంలో తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడంతో అవమానభారం తట్టుకోలేక మాజీ స్పీకర్ కోడెల ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఇది ముమ్మాటికి జగన్మోహన్ రెడ్డి చేసిన హత్యేనని ఏపీ తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని వ్యాఖ్యానించారు. ఫర్నీచర్ విషయంలో ఏసెక్షన్ల కింద కోడెలపై కేసులు మోపారో... అవే సెక్షన్లు ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డిపై పెట్టాలని కోరారు. ఈ మేరకు అనంతపురం జిల్లా ఎస్పీ గౌతమి షాలిని కలిసి సంగా తేజస్విని... ఫిర్యాదు చేశారు.

అసెంబ్లీ ఫర్నీచర్ తన వద్ద నుంచి ప్రభుత్వం రికవరీ చేసుకోవాలని నాటి ప్రభుత్వానికి కోడెల రెండుసార్లు లేఖలు రాసినా... వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం వాటిని పట్టించుకోకుండా పదేళ్ల పాటు శిక్షపడే కేసులు నమోదు చేసిందన్నారు. అధికారంలోకి ఉన్నప్పుడు అడ్డుగోలుగా ప్రజలు కట్టిన పన్నులతో సొంతింటి కోసం కోట్ల రూపాయాలు ఖర్చుచేసి ఫర్నీచర్ అమర్చుకున్న జగన్‌రెడ్డి... అధికారం కోల్పోయినా ఇప్పటికి వాటిని ప్రభుత్వానికి ఎందుకు సరెండర్ చేయలేదని ప్రశ్నించారు. ఫర్నీచర్‌కు అయిన ఖర్చు చెబితే చెల్లిస్తామంటూ వైసీపీ నాయకులు చెబుతున్నారని, నాడు ఇదేవిధంగా కోడెల శివప్రసాదరావు ఫర్నీచర్ విషయంలో డబ్బులు చెల్లిస్తానంటే వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా ఆయనపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి వేధించిందన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న ఫర్నీచర్ ను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని తేజస్విని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత రానివ్వం

- ప్రతి ఏటా ఐదు లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాల్లో 25 లక్షల ఉద్యోగాలు ఇస్తాం
- 21వ డివిజన్లో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీలో గద్దె రామ్మోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాల్లో ఉపాధ్యాయుల కొరత రాకుండా ప్రతి ఏటా కొత్త ఉపాధ్యాయుల నియామాకాలు చేస్తామని, అలాగే నిరుద్యోగ కొరత తగ్గించేందుకు ప్రభుత్వ, ప్రవేటు సంస్థల్లో ప్రతి ఏటా 5 లక్షల చొప్పున ఐదు సంవత్సరాల్లో 25 లక్షల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేస్తుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు.

మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరై విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మొదటి నుంచి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, టీడీపీ హయంలోనే ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించారని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అన్నారు. చంద్రబాబు నాయుడు 1995 సంవత్సరం ముఖ్యమంత్రిగా ఉన్నపటి నుంచే విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రతి ఒక్క రూ చదువు కోవాలని చెప్పారు. పిల్లలను చదివించకపోతే నేరంగా భావిస్తామని చెప్పి తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చారని చెప్పారు. చదువును ప్రోత్సహించడానికి మధ్యాహ్న భోజనంతో పాటుగా భవనాల నిర్మాణానికి సైతం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయించారన్నారు. 2024లో ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటి సంతకం మెగా డీఎస్సీ భర్తీపైనే చంద్రబాబునాయుడు చేశారని చెప్పారు. మెగా డీఎస్సీ వల్ల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు పాఠశాల్లో బోధన చేస్తారన్నారు. ఎటువంటి అవకతవకలకు అస్కారం లేకుండా పూర్తి స్థాయి పారదర్శకతతో భర్తీ చేస్తారన్నారు. ప్రతి సంవత్సరం ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చంద్రబాబు నాయుడు ప్రకటించారని, అంటే ఐదు సంవత్సరాల్లో 25 లక్షల ఉద్యోగాలు ఇస్తారని చెప్పారు. ఉద్యోగం వచ్చిన తర్వాత కుటుంబం పరిస్తితి మారుతుందని, కుటుంబ పరిస్తితి మారితే సమాజం తద్వారా జిల్లా, రాష్ట్ర పరిస్థితి మారుతుందని చెప్పారు. విద్యార్థులు కూడా చక్కగా చదువుకుని వారు మంచి పేరు తెచ్చుకోవడమే కాకుండా తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభ చూపే విధంగా విద్యార్థులు చదువుకోవాలని చెప్పారు.

ఎంఈవో విజయరామారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని నగరానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్, ప్రధానోపాధ్యాయుదు ఎస్.రమేష్, గొరిపర్తి నామేశ్వరరావు, వేములపల్లి రంగారావు, చందన సురేష్, పెరుమాళ్ళ గురునాథం, ధమ్మాలపాటి రంగారావు, కొవ్వూరి కిరణ్, కేశనం భవన్నారాయణ, రాజు, బుజ్జమ్మ, రాజమహంతి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డిపై దొంగతనం కేసు నమోదు చేయాలి

- గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

గుంటూరు (చైతన్యరథం): గడిచిన ఐదేళ్ళుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా విధులు నిర్వహించిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాధనాన్ని లూఠీచేసి నిబంధనలకు విరుద్ధంగా దోచుకున్నారు. తాడేపల్లిలోని తన సొంత ఇంటికి సుమారు రూ. 45.54 కోట్ల విలువైన ప్రజా ధనం వెచ్చించి హంగు, ఆర్భటాలతో విలాసవంతమైన మౌలిక సదుపాయాలు కల్పించుకున్నారు. ప్రజలు రక్తం చిందించి, చెమటోడ్చి కట్టిన పన్నులను ప్రజాప్రయోజనాల కోసం కాకుండా తన సొంత ఇంటిలో ఫర్నిచర్, టెక్నికల్, డిజిటల్ ఎక్విప్మెంట్, పివిసి రూఫ్స్, మొబైల్ టాయిలెట్లు, కూలర్లు, ఓ.ఎల్.ఇ.డి. టివీలు, అత్యంత ఖరీదైన వస్తువులు కొనుగోలు చేశారని టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. ప్రజల సొమ్ముతో పండగ చేసుకుంటున్న జగన్ పై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం గుంటూరు ఎస్పీకి బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం శ్రీధర్ శర్మ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్తులను చోరి చేసి దొంగతనంగా వినియోగించుకుంటున్న జగన్‌పై చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేసిన కోడలు శివప్రసాదరావు క్యాంపు కార్యాలయానికి ఫర్నిచర్ తీసుకువెళ్లమని అసెంబ్లీ కార్యదర్శి రాతపూర్వక లేక ఇచ్చినప్పటికి పట్టిచ్చుకోలేదని పైగా కోడెలపై దొంగతనం కేసు అంటగట్టి మానసికంగా హింసించారని ఆ అవమాన భారం తట్టుకోలేకనే నాడు కోడెల శివప్రసాదరావు ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. కోడెలది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, ప్రజల సొమ్ముతో తాడేపల్లి ప్యాలెస్ లో కులుకుతున్న జగన్ రెడ్డిపై ఇప్పుడు ఎన్ని కేసులు పెట్టాలో కూడా వైసీపీ నేతలే చెబితే బాగుంటుందని అన్నారు.



**కర్మ సిద్ధాంతం ఏ ఒక్కరిని వదలదు : రావిపాటి సాయికృష్ణ**

తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... ఏ తప్పు చేయని కోడెల శివప్రసాదరావును మానసికంగా వేధించి ఆయనను ఆత్మహత్యకు పాల్పడేలా ప్రవర్తించిన జగన్ అండ్ కో... నేడు ప్రజాధనంతో విచ్చలవిడిగా ఆడంబరాలకు పోతున్న జగన్‌రెడ్డిపై ఎన్ని కేసులు నమోదు చేసిన తప్పులేదన్నారు. వైజాగ్ రుషికొండపై క్యాంపు క్యార్యాలయం పేరుతో జగన్ రూ.500 కోట్లు వృధా చేశారని మండిపడ్డారు. 'తాడేపల్లి, లోటస్ పాండ్ ఇళ్లకు రూ.50 కోట్లు సీఎంవో ఖాతాలోవి తీసుకువచ్చి ఫర్నిచర్, ఇతర వసతులను తన నివాసంలో అమర్చుకున్నారు. ఆ ఫర్నిచర్ ను తిరిగి అప్పగిస్తానని ప్రతిపక్ష నేత జగన్ ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఒక్క లేఖ కూడా రాయలేదు. కర్మ సిద్ధాంతం ప్రతి ఒక్కరు నమ్మాల్సిందే. జగన్ రెడ్డి కోడెలకి చేసిందే ఈరోజు తనకు తిరిగి వచ్చింది. జగన్‌కి ఏ మాత్రం నైతిక విలువలున్నా ప్రభుత్వ సొమ్ముతో తన ఇంట్లోకి కొనుగోలు చేసిన ఫర్నిచర్ని ప్రభుత్వానికి అప్పగించాలి. ' అని రావిపాటి సాయికృష్ణ డిమాండ్ చేశారు.

# యాదవులను అన్ని విధాల ఆదుకుంటాం

- టీడీపీ ఎమ్మెల్యే నెహ్రూను కలిసిన శ్రీకృష్ణ యాదవ సంఘం కమిటీ సభ్యులు

జగ్గంపేట (చైతన్యరథం): జగ్గంపేటలో శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వంగా కలిసి ఘనంగా సత్కరించారు. అధ్యక్షులుగా మోరుకుత్తి రాజుయాదవ్ ఉపాధ్యక్షులుగా సారిపల్లి బుచ్చిరాజు యాదవ్‌లను శ్రీకృష్ణ యాదవ్ సంఘం సభ్యులను జ్యోతుల నెహ్రూ అభినందించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... యాదవ్ కులస్తులు అందర్నీ అన్ని విధాల ఆదుకుంటానని వారందరికీ మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం మాజీ అధ్యక్షులు వైభోగుల కొండబాబు యాదవ్, వైభోగుల శ్రీనివాస్ యాదవ్, నమ్మి సత్తిబాబు, కొల్లు బోయిన లచ్చన్న, ఈగల వీరబాబు, పల్లా వీరబాబు, వైభోగుల గంగ, వైభోగుల నాని, సారి పిల్లి శ్రీనివాస్, వైబోగుల ఆదిబాబు, పడాల



రవికుమార్, ముప్పల దుర్గారావు, కొల్లు బోయిన రమణ, దేవర గంగ యాదవ సంఘం పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

# 17వ విడత కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

## రైతుల ఖాతాల్లోకి రూ. 20 వేల కోట్లు

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 17వ విడత నిధులను ప్రధాని మోదీ విడుదల చేశారు. ఈ సాయంత్రం ఉత్తరప్రదేశ్ వారణాసిలోని కిసాన్ సదస్సులో రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేశారు. ప్రధానిగా మూడోసారి మోదీ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మోదీ తొలి సంతకం పీఎం కిసాన్ నిధుల ఫైల్‌పై చేశారు. ఈ స్కీం ద్వారా మొత్తం 9 కోట్ల 26 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.20 వేల కోట్లు జమచేశారు. ఈ పథకం కింద ఏడాదికి రూ.6 వేలను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో వేస్తారు. నాలుగు నెలలకు రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేలు ఇస్తారు. ఇప్పటివరకు 16 విడతలుగా అన్నదాతల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.32 వేల చొప్పున జమ చేశారు. పీఎం కిసాన్ యోజన పథకం నుంచి లబ్ధి పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలి. ఇప్పటికీ ఈ కేవైసీ చేసుకోకుంటే ఇప్పుడైనా చేసుకోవచ్చు. దాని కోసం పీఎం కిసాన్ వెబ్ వెబ్‌సైట్ https://pmkisan.gov.in కు వెళ్లాలి. ఆ వెబ్ సైట్‌లో లబ్ధిదారుల లిస్ట్ ఉంటుంది. అలాగే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునేవారు కూడా చేసుకోవచ్చు. లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమకానున్నాయి. అలా డబ్బులు పడిన వెంటనే మొబైల్‌కు మెసేజ్ రానుంది. ఇప్పటికీ ఈ కేవైసీ పూర్తి చేయని వారిని ఈ జాబితా నుంచి తొలగించారు. అంతే కాదు సరైన పత్రాలు లేకపోయినా, చనిపోయిన రైతులను అనర్హులుగా తేల్చారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా లక్షలాది మంది రైతులకు ఈ సాయం ఖాతాల్లో జమవుతోంది. ఈ కేవైసీ సమస్యల వల్ల ఎక్కువ మంది ఈ ప్రయోజనాన్ని మిస్ అవుతున్నారు. ఈ కేవైసీ చేసుకుంటే సమస్యలు పరిష్కారం అవుతున్నాయి.



# ఆంగ్లంపై అధిక మోజు ఆత్మహత్యతో సమానం

**- ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ దినేశ్ ప్రసాద్**



**ఢిల్లీ:** అనేకచోట్ల సరైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేనప్పటికీ ఇంగ్లిష్ మీడియం పాఠశాలల వైపు తల్లిదండ్రులు ఆకర్షితులు అవుతున్నారని ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లానీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిణామం కోరి కష్టాలను తెచ్చుకున్నట్టేనని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలలూ నాణ్యమైన విద్య అందిస్తున్నాయని తెలిపారు. పీటీఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... కంటెంట్ మొత్తం ఇంగ్లీష్‌లో నింపడం పిల్లలను వారి మూలాలు, సంస్కృతి నుంచి దూరం చేయడంతోపాటు విజ్ఞానంపై ప్రభావం చూపుతుందన్నారు. "ఇంగ్లిష్ మీడియం పాఠశాలలవైపు తల్లిదండ్రులు మక్కువ చూపుతున్నారు. ఆంగ్లంలో బోధించే టీచర్లు లేకున్నా లేదా సరైన శిక్షణ పొందినవారు లేకున్నా అటువంటి బడులకే పంపిస్తున్నారు. ఇది ఆత్మహత్య కంటే తక్కువేం కాదు. అందుకే మాతృభాషలో బోధించాలని నూతన విద్యా విధానం స్పష్టం చేస్తోంది" అని ఎన్‌సీఈఆర్‌టీ చీఫ్ సక్లానీ పేర్కొన్నారు. మాతృభాష ఆధారిత బోధన ఉంటేనే మూలాలను సరిగ్గా అర్థం చేసుకోగలమని చెప్పారు. బహుభాషా విధానం అనేది కేవలం బోధించడానికి మాత్రమే కాదని... పలు భాషలను నేర్చుకునేందుకు దోహదం చేస్తుందన్నారు. 'ఇదీ చదవండి హింస విధ్వంసం పాఠ్యపుస్తకాల్లో ఎందుకు "కంటెంట్ మొత్తాన్ని ఆంగ్లంలో నింపేయడం మొదలు పెట్టామో అక్కడే విజ్ఞాన నష్టం వాటిల్లుతుంది. భాష అనేది శక్తినిచ్చేదిగా ఉండాలి. కోల్పోయేవిధంగా ఉండకూడదు. ఇప్పటివరకు మనం కోల్పోయిన దాన్ని బహుభాషా విద్య ద్వారా తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్నాం" అని అన్నారు. ఒడిశాలో గిరిజన విద్యార్థుల కోసం ఛాయాచిత్రాలు, కథలు, పాటలతో కూడిన పుస్తకాలను రూపొందిస్తున్నామని చెప్పారు. తద్వారా స్థానిక సంస్కృతితోపాటు మాట్లాడటం, నేర్చుకునే నైపుణ్యాలు మెరుగుపరచవచ్చని చెప్పారు. 2020లో నూతన జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చింది. కనీసం ఐదో తరగతి వరకు 'బోధనా మాధ్యమం స్థానిక లేదా మాతృ భాషలో ఉండేలా చూసుకోవాలని సిఫార్సు చేసింది. ఎనిమిది, ఆ పైతరగతుల్లోనూ మాతృభాషలోనే బోధించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ప్రధాని మోదీ కూడా పలు సందర్భాల్లో ఈ విషయంపై మాట్లాడుతూ... సామాజిక న్యాయంలో ఇదో ముందడుగు అని పేర్కొన్నారు.

# స్టేజ్ మధ్యలో బిగుసుకుపోయిన బైడెన్

## - చేయి పట్టుకొని కిందకు తీసుకెళ్లిన ఒబమా



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆరోగ్యం, వయోభార సమస్యల గురించి తరచూ చర్చ జరుగుతోంది. పలుసార్లు ఆయన వింతగా ప్రవర్తించడమే అందుకు కారణం. దారితప్పడం, గందరగోళ చూపులు, స్టేజ్‌పై ఆగిపోవడం వంటి ఉదంతాలు అందుకు ఉదాహరణ. తాజాగా మరోసారి అదే తరహా ఘటన జరిగింది. ఆ సమయంలో అక్కడే ఉన్న మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆయనకు సాయంగా నిలిచారు. లాస్ ఏంజిల్స్‌లో శనివారం డెమోక్రాటిక్ పార్టీ విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించింది. దీంట్లో బైడెన్ , ఒబామా కలిసి పాల్గొన్నారు. వారిద్దరినీ జిమ్మీ కిమ్మెల్ దాదాపు 45 నిమిషాల పాటు ఇంటర్వ్యూ చేశారు. అనంతరం మద్దతుదారులు కరతాళ ధ్వనులతో హాల్‌ను మార్మోగించారు. దీంతో ఇరువురు నేతలు వారికి అభివాదం చేశారు. అనంతరం ఒబామా స్టేజ్ దిగి వెళ్లేందుకు సిద్ధమై ముందుకు కదిలారు. బైడెన్ మాత్రం ఎటూ పాలుపోనట్లు ఓ పది సెకన్ల పాటు ఉన్నచోటే బిగుసుకుపోయినట్లు నిలబడిపోయారు. దీంతో పరిస్థితిని అర్థం చేసుకున్న ఒబామా...బైడెన్‌ను చేయి పట్టి అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. బైడెన్ ఆరోగ్యంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తూ కామెంట్లు చేస్తున్నారు. అయితే, ఆయన సతీమణి జిల్ బైడెన్ మాత్రం అధ్యక్షుడి ఆరోగ్యం బాగానే ఉందని ఇటీవల ఓ సందర్భంలో వివరణ ఇచ్చారు. 81 ఏళ్ల వయసులో ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని తెలిపారు.

## ప్రారంభానికి ముందే కుప్పకూలిన బ్రిడ్జి

**- వైరల్‌గా మారిన వీడియో**



**పాట్నా:** రూ.కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఓ వంతెన ప్రారంభానికి ముందే కుప్పకూలిన ఘటన బిహార్‌లో చోటుచేసుకుంది. అయితే, ఇందులో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదు. కూలిన ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమల్లో వైరల్‌గా మారాయి. నాణ్యతా 'లోపం స్పష్టంగా కనిపిస్తోందంటూ స్థానికులు మండిపడుతున్నారు. బిహార్‌లోని అరారియా జిల్లాలోని బక్రా నదిపై ఓ వంతెన నిర్మించారు. కుర్సా కాంతా-సిక్టీ ప్రాంతాలను కలిపే ఈ వంతెన పదరియా ఘాట్ సమీపంలో ఉంది. మంగళవారం ఉదయం భారీ శబ్దంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో స్థానికులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే అక్కడకు చేరుకున్న అధికారులు... తొలుత మూడు పిల్లర్లు కూలిపోయినట్లు గుర్తించారు. పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లా గ్రామీణ పనుల విభాగం ఆధ్వర్యంలో ఈ వంతెన నిర్మాణం జరిగింది. ఇందుకోసం దాదాపు రూ.12కోట్లు ఖర్చు పెట్టినట్లు అంచనా. బ్రిడ్జి పూర్తైనప్పటికీ... ఇరువైపుల అప్రోచ్ రోడ్డు పనులు మిగిలి ఉండటంతో ప్రారంభించలేదని సమాచారం. అయితే, నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం వల్లే ఇది 'కుప్పకూలిందని స్థానిక ఎమ్మెల్యే విజయ్ మండల్ ఆరోపించారు. ఇదిలాఉంటే. ఈ ఏడాది. 'మార్చిలోనూ రాష్ట్రంలోని సుపౌల్ జిల్లా కోసి నదిపై నిర్మించిన ఓ వంతెన కూలిపోయింది. ఆ 'ఘటనలో ఒకరు మృతి చెందగా... పది మందికిపైగా గాయపడ్డారు.

## దర్శన్ మేనేజర్ ఆత్మహత్య



**బెంగళూరు:** నటి పవిత్రగౌడకు అసభ్య సందేశాలు పంపినందుకు రేణుకాస్వామి అనే యువకుడిని హత్య చేశారనే ఆరోపణలపై కన్నడ చలనచిత్ర నటుడు దర్శన్ తూగుదీప అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసు కన్నడ నాట సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ కేసులో మరో కీలక 'విషయం వెలుగులోకి వచ్చింది. మంగళవారం దర్శన్ మేనేజర్ శ్రీధర్ ఆత్మహత్య చేసుకున్నాడని. జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. బెంగళూరులోని దర్శన్ ఫామ్‌హౌస్‌లో ఈ ఘటన జరిగిందని వెల్లడించాయి. మృతదేహంతో పాటు ఒక సూసైడ్‌నోట్, ఒక వీడియో సందేశాన్ని గుర్తించినట్లు తెలిపాయి. ఒంటరితనం వేధించడం వల్లే చనిపోవాలని నిర్ణయించుకున్నట్లు ఆ లేఖలో, వీడియోలో శ్రీధర్ పేర్కొన్నారు. తన చావుకు ఎవరూ కారణం కాదని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే 'రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ అరెస్టయిన తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. పవిత్రా గౌడ, దర్శన్ పదేళ్లుగా సహజీవనంలో ఉన్నారని మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే 'దర్శన్‌కు ఇదివరకే విజయలక్ష్మితో పెళ్లి కావడంతో ఆ ముగ్గురి మధ్య గొడవలు జరుగుతున్నాయని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో తన అభిమాన హీరో వ్యక్తిగత జీవితంలో పవిత్ర చిచ్చు పెట్టారని 'దర్శన్ అభిమాని, చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి (28) ఆగ్రహంతో ఉండేవాడు. అందులోభాగంగా ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు అశ్లీల సందేశాలు పంపుతూ దూషిస్తూ వ్యాఖ్యలు చేశాడు. ఈ క్రమంలోనే అతడి హత్య జరిగింది. ఈ కేసులో మొత్తం 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

## అమెరికాలో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌ను దోచుకున్న దొంగలు

**ఢిల్లీ:** అగ్రరాజ్యం అమెరికాలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అధ్యక్షుడికి భద్రత కల్పించే సీక్రెట్ సర్వీస్ విభాగం (US Secret Service) లోని ఓ సభ్యుడిని కొందరు దొంగలు దోచుకోవడం చర్చనీయాంశమవుతోంది. ప్రెసిడెంట్ జో బైడెన్ కాలిఫోర్నియా పర్యటన సందర్భంగా ఈ ఘటన వెలుగు చూసింది. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాతో కలిసి గత శనివారం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ లాస్ ఏంజెల్స్‌లో ఫండ్ రైజింగ్ కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా స్థానిక పోలీసులతోపాటు యూఎస్ సీక్రెట్ సర్వీస్ విభాగం అధ్యక్షుడి భద్రతను చూసుకుంది. ఈ కార్యక్రమం అనంతరం తిరిగి వెళ్తున్న ఓ సీక్రెట్ ఏజెంట్‌ను కొందరు దుండగులు దారిలో అడ్డగించి దోచుకున్నారు. టూస్టిన్ అనే ప్రాంతంలో తుపాకీతో బెదిరించి అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తీసుకెళ్లిపోయారు. ఈ ఘటనను సీక్రెట్ సర్వీస్ ప్రతినిధి ఆంటోనీ గుగ్లిమొనీ ధ్రువీకరించారు. ఈ ఘటనలో సీక్రెట్ ఏజెంట్ తన వద్ద ఉన్న సర్వీస్ గన్‌తో ఫైరింగ్ కూడా చేసినట్లు చెప్పారు. దుండగుల కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు.

